1

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

నిజామాబాద్-కామారెడ్డి

గురువారం | సెప్టెంబర్ 05, 2024 | www.navatelangana.com

కలెక్టర్‌ను కలిసిన సబ్‌జైల్ సూపరింటెండెంట్

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి సబ్ జైలుకు సూపరింటెండెంట్‌గా వచ్చిన సంజీవరెడ్డి బుధవారం కలెక్టర్‌ను ఆయన చాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. కామారెడ్డి సబ్ జైల్‌లో నూతనంగా సూపరింటెండెంట్ గా నియమించబడ్డ సిహెచ్. సంజీవరెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించిన అనంతరం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్‌ను కలిసి మొక్కల అందజేశారు.



కలెక్టర్‌ను కలిసి సంజీవ్‌రెడ్డి

ఎస్సారెస్పీకి 3.05 లక్షల ఇన్‌ఫ్లో

- రోజురోజకూ పెరుగుతున్న వరద ప్రవాహం.. 41 గేట్ల ద్వారా నీటి విడుదల



నవతెలంగాణ-నిజామాబాద్ డెస్క్

ఉత్తర తెలంగాణ వరప్రదాయిని ఎస్సారెస్పీకి ప్రాజెక్టుకు వరద పోటెత్తుతుంది. రోజురోజుకూ వరద ప్రవాహం పెరుగుతోంది. బుధవారం ఏకంగా 3.05 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో కొనసాగింది. దీంతో 41 గేట్ల ద్వారా 3.30 లక్షల క్యూసెక్కులు దిగువకు గోదావరికి విడుదల చేస్తున్నారు. వరద కాలువతో పాటు ఇతర కాలువలకు 25 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టం 1091 అడుగులు 80.5 టీఎంసీలు కాగా ప్రస్తుతం 1089.5 అడుగుల 75.018 టీఎంసీల నీరు నిల్వ ఉంది. వచ్చిన ఇన్‌ఫ్లోకంటే అదనంగా 50 వేల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

బాధితులకు భరోసా ఏదీ?

- ఇటీవల కురిసిన భారీ వర్షాలతో తీవ్ర నష్టం
- బాన్సువాడలో ముగ్గురు మృతి..
- లక్షల రూపాయల్లో ఆస్తి నష్టం
- జాడలేని ప్రజాప్రతినిధులు, నేతలు

నవతెలంగాణ-బాన్సువాడ(నసురుల్లాబాద్)

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వల్లన కుంభవృష్టి వర్షానికి ప్రజలు తన ప్రాణాల ఆవిరి చేతులు పెట్టుకొని జీవించారు. భారీ వర్షాల కారణంగా బాన్సువాడ నియోజకవర్గంలో పిడుగుపాటుకు ముగ్గురు మృతి చెందగా మూగజీవాలు ఎన్నో మృతి చెందాయి. నివాసపు ఇండ్లు కూలిపోయి ప్రజలు ఆధారం లేకుండా ఉండిపోయారు. వరద తాకిడితో తల్లడిల్లుతున్న బాధితులపై నియోజకవర్గ ప్రజలపై కాంగ్రెస్, బీఆర్ఎస్, బిజెపి, తదితర పార్టీ నేతలు కనీసం కన్నెత్తి కూడా చూడలేదు.

బాన్సువాడ నియోజకవర్గంలోని నసూరుల్లాబాద్ మండలంలోని నాచుపల్లి గ్రామంలో స్వాతి, విద్యార్థి పిడుగుపాటుకు మృతి చెందగా, అలాగే బొప్పాస్ పల్లి గ్రామానికి చెందిన కీమ్యా నాయక్ పిడుగుపాటుకు మృతి చెందాడు. బాన్సువాడ మండలంలో మరో వ్యక్తి మృతి చెందాడు. బాన్సువాడ మండలంలో మూగజీవాలు 7 చనిపోగా లక్షల్లో ఆస్తి నష్టం వాటిల్లింది. బాన్సువాడ నియోజకవర్గంలో సుమారు 163 నివాసాలు నేలమట్టమైయ్యాయి. ఇంత పెద్ద నష్టం జరిగినా పాలక నేతలు ప్రతిపక్ష నేతలు అధికారులు కనీసం వారి కుటుంబానికి భరోసా ఇవ్వకపోగా స్పందించకపోవడంతో నియోజకవర్గం ప్రజలు అధికార ప్రతిపక్ష నేతలపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. బాన్సువాడ నియోజకవర్గంలో ఇద్దరు రాష్ట్ర స్థాయి ప్రజా ప్రతినిధులు ఉన్నప్పటికీ కనీసం మేమున్నామంటూ వారికి భరోసా కల్పించడంలో విఫలమయ్యారని ప్రజలు ఆరోపిస్తున్నారు.



ఇంట్లోకి వచ్చిన నీళ్లను ఎత్తిపోస్తున్న వ్యక్తి



కూలిపోయిన ఇల్లు


ఎన్నికల్లో మేమున్నామంటారు.. ఆపదొస్తే చూడరు

ఎన్నికల సమయంలో ఓట్ల కోసం వచ్చిన నేతలు ప్రజలు కష్టాల్లో ఉంటే కనీసం కన్నీటి కూడా చూడటం లేదంటూ వరద బాధితులు నేతలపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. బుదవారం కొంతమేర వర్షం నీరు తగ్గడంతో ఒక్కసారిగా బయటకు వచ్చారు. బాన్సువాడ నియోజకవర్గంలో ఇటీవల గత రెండు మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలు ఒకపక్క అల్లాడుతుంటే నిలువ నీడ లేక ప్రభుత్వ పాఠశాలల్లో తల దాచుకున్నారు. పేద ప్రజల కోసం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ చేయకపోవడంతో శిథిలవస్థకు చేరిన ఇండ్లనే ఉంటూ జీవిస్తున్నారు.

గత ప్రభుత్వంలో ఇష్టారాజ్యంగా నియోజకవర్గంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేవలం గ్రామాలలో ఇండ్లు ఉన్నవారికి ధనవంతులకు, రియల్ ఎస్టేట్ వ్యాపారులకు, స్థానికేతరులకు ఇండ్లకు కట్టబెట్టడం వల్ల వర్షాలతో గుడిసెల్లో ఉంటున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది. భారీ వర్షం వరద తాకిడికి ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు తామున్నామని ధైర్యాన్ని కల్పించడంలో స్థానిక నేతలు విఫలమయ్యారు. ఎన్నికల వేళ గ్రామాల్లో ఉన్న నాయకులకు తాయిలాలు అందిస్తూ ఎన్నికలు కాగానే మొహం చాటేస్తున్నారు.

ప్రజల పక్షాన ఉండే నేతలే కావాలి

ప్రజల సమస్యల కోసం అనునిత్యం ప్రజల మధ్య ఉంటూ గ్రామ ప్రజల సంక్షేమం కోసం పాటుపడే నాయకుడే గ్రామ ప్రజాప్రతినిధిగా ఉండాలని ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికైనా ప్రజలు ఓట్లు వేసే ముందు కులము, మతము, తమ అభిమాన నాయకులని నమ్మి ఓట్లు వేయవద్దని ప్రజల సమస్యలను పరిష్కరించలేని నాయకున్ని ప్రశ్నించే తత్వం వచ్చినప్పుడే సమాజం బాగుపడుతుందని మేధావులు అభిప్రాయపడుతున్నారు. సమస్యలను తన సమస్యలుగా భావించి సమస్యల పరిష్కారానికి కృషి చేసిన వారే నిజమైన నాయకులవుతారని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



ఒక గేటు ఎత్తడంతో దిగువకు మంజీరా పరవళ్లు



మాట్లాడుతున్న పోచారం

నిజాంసాగర్ గేటు ఎత్తివేత

నవతెలంగాణ-నిజాంసాగర్

ఎగువ ప్రాంతాల్లో ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు పెద్దఎత్తున వరద నీరు వచ్చి చేరడంతో నిజాంసాగర్ ప్రాజెక్టు నిండుకుండలా మారింది. ఇన్‌ఫ్లో కొనసాగుతుండటంతో బుధవారం ప్రాజెక్టు గేట్లు ఎత్తారు. వ్యవసాయశాఖ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్ గంగమ్మకు పూజలు చేసి ప్రాజెక్ట్ ఆరవ వరద గేటు ను ఎత్తి 2000 క్యూసెక్కుల వరద నీటిని మంజీరా నదిలోకి వదిలారు. ప్రతి సంవత్సరం కూడా ఖరీఫ్ సీజన్లో నిజాంసాగర్ కాల్వ నుండి నీటిని నారుమడి వేసుకునేందుకు వదిలిన తర్వాతే ప్రాజెక్ట్ నిండుతుందని అన్నారు. నిజాంసాగర్ నీటిని దూర దృష్టితో ఆలోచించి వాడుకుంటే యాసంగి సీజన్ తో పాటు మళ్ళీ వర్షాకాలం సీజన్లో నీరు ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. నిజాంసాగర్‌ను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతామని ఇది ఎన్నో ఏండ్ల నుండి పెండింగ్లో ఉన్న విషమే అని అని అన్నారు. దీనిపై త్వరలోనే ముఖ్యమంత్రి దృష్టికి, పర్యటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణ దృష్టికి తీసుకెళ్లి అతి త్వరలోనే పర్యటక ప్రాంతంగా తీర్చిదిద్దానని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాల్రాజ్, ప్రాజెక్ట్ చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస్, ఎస్ఈ వాసంతి, ఈ ఈ సులమాన్, ఏ ఈ ఈ శివ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రాజెక్టు వివరాలు

ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటిమట్టం 17.802 టీఎంసీలకు గాను ప్రస్తుతం ప్రాజెక్టులో 15.916 నీరు నిల్వ ఉంది. సాయంత్రం 7 గంటల వరకు ప్రాజెక్టులోకి 29,700 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుంది. సింగూర్ జలశయం నిండుకుండల మారిన నేపథ్యంలో రాత్రి వరకు గేట్లు ఎత్తే అవకాశం ఉన్నందున నిజాం సాగర్ ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు వచ్చే అవకాశం ఉన్నది.

కాలువను మూసిన వెంచర్ నిర్వహకులపై చర్యలు తీసుకోవాలి

- రైతుల వినతి

నవతెలంగాణ-కామారెడ్డి

బీబీపేట్ మండల కేంద్రంలో గల అయ్యప్ప వెంచర్ నిర్వాహకులు కొచ్చేరువులోకి వెళ్లే నీటి కాలువని పూర్తిగా తొలగించి వెంచర్‌ను విస్తరించారని, దీంతో చెరువులకు నీరు రావడం లేదని రైతులు వాపోయారు. పెద్దకాలువను వెంచర్ సమీపంలో చిన్న డ్రైనేజ్ ఆకారంలో నిర్మించారనీ వారిపై చర్యలు తీసుకోవాలని బిబిపేట రైతులు బుధవారం మండల తమసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ కాలువను పూర్తిగామూసేసి డ్రయినేజీ మాదిరి మార్చడంతో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు సైతం చెరువులోకి చుక్క నీరు రాలేదన్నారు. అధికారులు తక్షణమే పాత నీటి కలువను పునరుద్దరించాలని కొచ్చేరువు కాలువను గతంలో ఎలా ఉండేదో ఆ విధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయకట్టు రైతులు కోరారు. ఆ కాల్వను పునరుద్ధరించకపోతే ఈ ప్రాంత రైతోలతో కలిసి ఆందోళన చేపడుతామని స్పష్టం చేశారు.



వినతిపత్రం అందజేస్తున్న రైతులు

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

- జిల్లా విద్యాధికారి రాజు

నవతెలంగాణ-నసురుల్లాబాద్

ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించడమే ప్రభుత్వ లక్ష్యంగా పనిచేస్తుందని, విద్యారులకు నాణ్యమైన భోజనం అందజేయాలని కామారెడ్డి జిల్లా విద్యాధికారి రాజు తెలిపారు. బుధవారం బాన్సువాడ మండలంలోని పోచారం గ్రామ ప్రాథమిక పాఠశాలను బాన్సువాడ ఏంఈవో నాగేశ్వరరావుతో కలిసి ఆకస్మికంగా అతనికి చేశారు. మొదటగా గురుకుల పాఠశాల రిజిస్టర్, హాజరు రిజిస్టర్, విద్యార్థుల హాజరు శాతాన్ని తదితర రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా విద్యాధికారి రాజు మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు ప్రతినిత్యం పాఠశాలలో పరిసరాలను పరిశీలించి, ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, తాగునీరు, తదితర వసతులు కల్పించాలని సూచించారు. భోజనాన్ని పరిశీలించి నాణ్యమైన భోజనం అందజేయాలన్నారు. బాన్సువాడ డివిజన్ పరిధిలో ఏదైనా విద్య సమస్యలు ఉన్నాయా అంటూ ఎంఈఓ నాగేశ్వరరావుకు అడిగి తెలుసుకున్నారు. ఏదైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు.



పిల్లలకు భోజనం వడ్డిస్తున్న డీఈవో

భారీ వర్షాలను జాతీయ విపత్తుగా ప్రకటించాలి

- రాష్ట్రంలో హెల్త్ ఎమర్జెన్సీని ప్రకటించాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వెంకట్‌గౌడ్

నవతెలంగాణ-కామారెడ్డి

ఇటీవల కురుస్తున్న అత్యంత భారీ వర్షాల వల్ల రాష్ట్రంతో పాటు జిల్లాలో చాలా మండలాలలో తీవ్ర ఆస్తి, ప్రాణ నష్టం జరిగిందనీ దీనిని జాతీయ విపత్తుగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వెంకట గౌడ్ డిమాండ్ చేశారు. బుధవారమిక్కడ మాట్లాడుతూ ఇప్పటికి దాదాపు బారీ వర్షాలకు పంట నష్టం జరిగినట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక అవగాహన లో పేర్కొందని, ప్రధానంగా వరి, పత్తి పంటలకు తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. వేల ఎకరాల పంట నష్టానికి ప్రభుత్వం అంచనా వేసిందనీ, రాష్ట్రంలో జరిగిన నష్ట తీవ్రతను ప్రభుత్వం గుర్తించి జిల్లాలో నష్టపోయిన పంటలను గుర్తించాలని, ప్రజానీకాన్ని అదుకోవడానికి కేంద్ర ప్రభుత్వం తక్షణమే జాతీయ విపత్తుగా ప్రకటించాలని, రాష్ట్ర ప్రభుత్వం కోరిన మేరకు ఆర్థిక సహాయం విడుదల చేయాలని పార్టీ జిల్లా కమిటీ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు.

హెల్త్ ఎమర్జెన్సీని ప్రకటించాలి

గత నెల రోజులుగా జిల్లాలో సీజనల్ వ్యాధులైన విషజ్వరాలు, మలేరియా, డెంగ్యూ, చికున్ గున్యా వంటి వాటితో ప్రజలు అల్లాడిపోతున్నారని తెలిపారు. ప్రతి ఇంటిలో ఒకరు ఏదో ఒక వ్యాధికి గురయ్యారనడంలో ఆశ్చర్యం లేదన్నారు. ఇప్పటికే అధికారిక లెక్కల ప్రకారమే 2.90 లక్షల మంది వ్యాధుల బారిన పడ్డారని ప్రభుత్వం ప్రకటించినట్టు గుర్తు చేశారు. లెక్కకు రాని వాటిని కలిపితే ఈ సంఖ్య రెట్టింపు వుంటుందన్నారు. డెంగ్యూ వ్యాధికి గురైన వారు వేల సంఖ్యలోనే ఉన్నారు. దీనికి తోడు ఈ వర్షాల వల్ల అంటువ్యాధులు ఇంకా విజృంభించే అవకాశం ఉన్నది. ప్రభుత్వ ఆస్పత్రుల్లో మందులు, ఇతర వైద్య సౌకర్యాలు తగినంతలేవు. దీన్ని అదనుగా చేసుకుని రోగులను ప్రయివేటు ఆస్పత్రులు అవసరం ఉన్నా లేకున్నా టెస్టులు చేస్తూ పేదలను దోచుకుని అప్పులపాలు చేస్తున్నాయన్నారు. అందువల్ల రాష్ట్రంలో హెల్త్ ఎమర్జెన్సీని ప్రకటించి, వరద ప్రభావిత ప్రాంతాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని వ్యాధులు ప్రబలకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) కామారెడ్డి జిల్లా కమిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు.

విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే చర్యలు

- విద్యార్థుల ఉత్తీర్ణ శాతం పెరగాలి
- పేదలకు మెరుగైన వైద్యం అందాలి
- జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

నవతెలంగాణ-బాన్సువాడ(నసురుల్లాబాద్)

జిల్లా పరిధిలో విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే శాఖపరమైన క్రమశిక్షణా చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ స్పష్టం చేశారు. పదవ తరగతి ఉత్తీర్ణత శాతం పెరిగేలా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బుధవారం బాన్సువాడ పట్టణంలో జిల్లా కలెక్టర్ సుడిగాలి పర్యటన చేశారు. బాన్సువాడలోని బాలికల ఉన్నత పాఠశాలను బుధవారం సందర్శించారు. పాఠశాలలోని మరుగుదొడ్లు, వంటశాలను పరిశీలించారు. గతేడాది ఫలితాల్లో 75 శాతం ఫలితాలు రావడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజనం ఎలా ఉందని విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. బాన్సువాడలోని బాలికల ఉన్నత పాఠశాలలో 402 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ఈ సంవత్సరం పదో తరగతిలో వందశాతం ఫలితాలు వచ్చేలా పనిచేయాలన్నారు. ఈ విద్యా సంవత్సరంలో 10వ తరగతి విద్యార్థుల పురోగతిని తెలుసుకున్నారు. అదనపు తరగతులు నిర్వహించి పదవ తరగతి పరీక్షలలో విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెరిగేలా చర్యలు తీసుకోవాలని, వెనుకబడిన పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. అనంతరం గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. అక్కడి నుండి బాన్సువాడ మాతాశిశు ఆసుపత్రిని సందర్శించారు. ఆస్పత్రికి వచ్చిన రోగులకు వైద్యులు అందుబాటులో ఉండి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. పట్టణంలోని కల్కి చెరువు, ఉద్యానవనాన్ని సందర్శించారు. వీరి వెంట బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, మున్సిపల్ చైర్మన్ గంగాధర్, కమిషనర్ శ్రీహరి రాజు, తహసిల్దార్ వరప్రసాద్, ఎంఈవో నాగేశ్వరరావు, ఎంపీడీవో బషీరుద్దీన్, ఎంపీవో సత్యనారాయణ రెడ్డి, ఇరిగేషన్ డీఈ జగదీష్, ఏఈ గజానంద్, జిల్లా డిప్యూటీ డీఎంహెచ్వో డాక్టర్ విద్య, ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్, డాక్టర్ విజయలక్ష్మి , సిహెచ్ఓ దయానంద పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

వర్షకాలంలోనూ మంచినీటి తిప్పలు

- నీటి కోసం కాలనీవాసుల రాస్తారోకో

నవతెలంగాణ-పిట్లం

గత నాలుగైదు రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న ప్పటికీ ప్రజలకు మంచినీటి తిప్పలు తప్పక రోడ్డుపై రాస్తారోకో చేసిన వైనం మండల కేంద్రంలో చోటు చేసుకుంది. మండల కేంద్రంలోని బుడగ జంగం కాలనీలో ఒక సింగల్ ఫేస్ మోటార్ , మిషన్ భగీరథ నీళ్లతో కాలనీవాసులు కాలం వెళ్లదీస్తున్నారు. కాగా పది రోజుల నుండి మిషన్ భగీరథ నీళ్లు రావడంలేదని పదే పదే సంబంధిత అధికారులకు తమ గోడు విన్నవించినా ఎవ్వరు స్పందించక పోవడం తో కాలనీవాసులు రాస్తారోకో కు దిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ కాలనీలో ఒక సింగిల్ ఫేస్ మోటర్ ఉండగా గత ఎండాకాలంలో కాలిపోవడంతో నాటి సర్పంచ్, సెక్రెటరీకి పలుమార్లు కలిసి సింగిల్ ఫేస్ మోటర్ ను మరమ్మతులు చేయించాలని వారి చుట్టూ తిరిగినప్పటికీ నేటి వరకు ఫలితం లేకుండా పోయిందన్నారు. మిషన్ భగీరథ నీళ్లు రాకున్న , బోర్ మోటార్ రిపేర్ చేయించినట్లయితే ఈ పరిస్థితి దాపురిం చేది కాదని తమ గోడు వెలిబుచ్చారు. అనంతరం గ్రామపంచాయతీ అధికారులు డౌన్ డౌన్ అనే నినాదాలు చేయడంతో స్థానిక పోలీసులు రాస్తారోకో ఘటన స్థలానికి చేరుకొని అధికారులతో మాట్లాడి మంచినీళ్లు అందేలా చూస్తామని హామీ ఇవ్వడంతో రాస్తారోకో విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో బుడగ జంగం కాలనీకి చెందిన సంగయ్య, నడిపి సాయిలు, శ్రీను, రమేష్, దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.



రాస్తారోకో చేపట్టిన గ్రామస్తులు

ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలు నిర్వహించుకోవాలి

- శాంతి కమిటీ సమావేశంలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు
- అవాంఛనీయ ఘటనలు తావులేకుండా గట్టి బందోబస్తు : సీ.పీ కల్మేశ్వర్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ



ప్రశాంత వాతావరణంలో వినాయక చతుర్ధి, మిలాద్-ఉన్-నబీ వేడుకలు ఘనంగా నిర్వహించుకోవాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు పిలుపునిచ్చారు. ఈ ఉత్సవాల ను పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో బుధవారం శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. అనంతరం కలెక్టర్, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశం జరిపి కీలక సూచనలు చేశారు. మిలాద్-ఉన్-నబీ, గణేష్ ఉత్సవాల సందర్భంగా చేపట్టాల్సిన చర్యలు, అందుబాటులోకి తేవాల్సిన సదుపాయాల గురించి సార్వజనిక్ గణేష్ మండలి ప్రతినిధులు, శాంతి కమిటీ సభ్యులు, ముస్లిం మత పెద్దలు, మండపాల నిర్వాహకులు పలు ప్రతిపాదనలు చేస్తూ తమ అభిప్రాయాలను వెల్లడించారు. శాంతియుత వాతావరణంలో, భక్తి శ్రద్ధలతో మతసామరస్యానికి ప్రతీకగా వేడుకలు జరిగేలా తోడ్పాటును అందిస్తామని అన్నారు.

కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ, ఉత్సవాల నిర్వహణకు జిల్లా యంత్రాంగం తరపున పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందిస్తామని, రోడ్ల మరమ్మతులు, శోభాయాత్రకు అడ్డంకిగా ఉండే చెట్ల కొమ్మలను తొలగించడం వంటి పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టనున్నట్టు తెలిపారు. గతేడాది తరహాలోనే ఈసారి కూడా వినాయక నిమజ్జనం, మిలాద్-ఉన్-నబీ వేడుక ఒకేసారి వస్తున్నందున భద్రతాపరమైన చర్యలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ సూచించారు.

కాగా, సమస్యాత్మక ప్రాంతాలు, ప్రార్ధనాలయాల వద్ద సి.సి కెమెరాలతో నిఘా ఏర్పాటు చేస్తామని, ఒక్క నిజామాబాద్ నగరంలోనే ఈసారి సుమారు 750 పైచిలుకు సీ.సీ కెమెరాలు నెలకొల్పుతున్నామని పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.మకరంద్, ట్రైనీ కలెక్టర్ సంకేత్ కుమార్, డిప్యూటీ మేయర్ ఇద్రీస్, అదనపు డీసీపీలు కోటేశ్వర్ రావు, బస్వారెడ్డి, ఆర్డీఓలు అంబదాస్ రాజేశ్వర్, రాజాగౌడ్, ఏసీపీ రాజా వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
నిజామాబాద్
గురువారం సెప్టెంబర్ 05, 2024 www.navatelangana.com

ఘనంగా పోషణ మాస వారోత్సవాలు

నవతెలంగాణ-రెంజల్



మండలంలోని అంగన్వాడీ కేంద్రంలో ఐసిడీఎస్ అధికారి స్వప్న ఆధ్వర్యంలో ఘనంగా పోషణ మాసవారోత్సవాలను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పౌష్టిక ఆహారాన్ని అందించడానికి అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులతో పాటు గర్భిణీ, బాలింత మహిళలకు అవగాహన కల్పించారు. గర్భిణీ బాలింత మహిళలు ఎక్కువగా ఆకుకూరలు కాయగూరలు తీసుకోవాలని ఆమె సూచించారు. అంగన్వాడీ కేంద్రంలో అందించే పౌష్టికాహారాన్ని మహిళలు తప్పకుండా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, విజయలక్ష్మి, బి.శాంత, శాంత, మమత, గర్భిణీ బాలింత మహిళలు పాల్గొన్నారు.

సీతాయిపేట్ గ్రామాల మధ్య రాకపోకలు నిలిపివేత

- ఎంపిడిఓ బాలకృష్ణ

నవతెలంగాణ-ధర్పల్లి



ఇటీవల భారీ వర్షాలకు చెరువు నిండి పొర్లుతున్న నీటి ప్రవాహంతో ధర్పల్లి, సీతాయిపేట్ గ్రామాల మధ్య గల కల్వర్టుపై నుంచి అధికంగా నీరు ప్రవహించడంతో బుధవారం ఎంపిడిఓ బాలకృష్ణ సందర్శించి, ప్రమాదం పొంచిఉన్నట్లు గ్రహించి రాకపోకలకు నిలిపేశారు. ప్రమాదం జరగకుండా ఉండేందుకు పంచాయతీ సిబ్బందిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు అక్కడే ఉండాలని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం రామడుగు, దమ్మన్నపేట గ్రామాలను సందర్శించి, శానిటేషన్, ఎల్ఆర్ఎస్ పనులను పరిశీలించారు. కార్యక్రమంలో అయన వెంట కార్యదర్శి సైఫొద్దీన్, ఆయాగ్రామాల కార్యదర్శులు పాల్గొన్నారు.

ఎవరు అధైర్య పడొద్దు..

- ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ
- వరద బాధితులను పరామర్శ

నవతెలంగాణ-కంఠేశ్వర్



మాట్లాడుతున్న ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ

అర్బన్‌లో ముంపు ప్రాంతాల్లో వరదబాధితులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ బుధవారం పరామర్శించారు. దీంతో ఆయా శాఖల ఉన్నతాధికారులతో కలిసి లోతట్టు ప్రాంతాలలో తిరుగుతూ వారి సమస్యలు తెలుసుకుంటూ నిరుపేదలై అధిక నష్టానికి గురైన వారికి ఆర్థిక సాయం అందజేస్తూ వారికి భరోసా కల్పిస్తూ ధైర్యాన్ని నింపడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ మాట్లాడుతూ.. భారీ వర్షాలు వరదల వల్ల పలుచోట్ల నాలలోకి భారీగా నీరు వచ్చి చేరడంతో నాలాలు వరదలతో ఉప్పొంగడంతో లోతట్టు ప్రాంతంలో ఉన్న ఇండ్లలోకి నీరు చేరి రోడ్లు కొట్టుకపోయి భారీ నష్టం జరిగిందన్నారు. అనంతరం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లోసమీక్ష నిర్వహించారు. సమీక్షలో అధికారులకు ఆదేశాలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, నాయకులకు దిశా నిర్దేశం వరద బాధితులకు సహాయక చర్యల్లో ముందు వరుసలో ఉండాలని కోరారు. భారీ వర్షాల సమయంలో అప్రమత్తంగా ఉండి ప్రాణాలతోపాటు ఆస్తులు కాపాడుకోవాలి అన్నారు. కలెక్టరేట్‌లో కాల్ సెంటర్ ఏర్పాటు చేసి, కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో అనుసంధానం చేయడం జరిగిందని తెలిపారు. భారీ వర్షాల సమయంలో అత్యవసర సేవల కోసం పోలీస్ బెటాలియన్లకు ఎన్డీఆర్ఎఫ్ తరహాలో శిక్షణ ఇప్పిస్తున్నాం. వరద నష్టంపైన కేంద్రానికి సమగ్ర నివేదికఇచ్చాం తక్షణమే కేంద్ర సాయం కోరుతు, జాతీయ విపత్తుగా పరిగణనలోకి తీసుకోవాలని కేంద్రాన్ని కోరుతు, రాష్ట్ర ప్రభుత్వం నుంచి లేఖ రాయాడం జరిగిందన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజలతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అనన్య కుటుంబాన్ని షబ్బీర్ అలీ పరామర్శ..

నిజామాబాద్ పట్టణం ఆనంద్ నగర్‌లో నాలాలో కొట్టుకపోయిన రెండు సంవత్సరాల బాలిక అనన్య కుటుంబాన్ని ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ పరామర్శించారు. చిన్నారి ఆడుకుంటుండగా ప్రమాదవశాత్తు ఓపెన్ డ్రెయిన్‌లో పడి చనిపోవడం చాలా బాధాకరమైన విషయం అన్నారు. తనవంతుగా ఆర్థిక సహాయాన్ని అందిస్తూ ప్రభుత్వం నుండి నాలుగు లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా అందిస్తామన్నారు. ప్రభుత్వ అధికారులు ప్రమాదకరమైన నాలాలను గుర్తించి మరమ్మతులు చేపట్టాలని సంబంధిత అధికారులను షబ్బీర్ అలీ ఆదేశించారు.

బాధితులను పరామర్శించిన ప్రభుత్వ సలహాదారులు..

నిజామాబాద్ పట్టణంలోని భారతీరాణి కాలనీలో బొందెం చెరువులో అక్రమ కట్టడాలను ప్రభుత్వం కూల్చివేయడంతో నిరుపేదలు రోడ్డున పడగా వారిని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ పరామర్శించారు. కొందరు కబ్జాకోరు నాయకులు పేదలకు నకిలీ పట్టాలు ఇచ్చి మోసం చేశారన్నారు. వారు ఎంతటి వారైనా వదిలిపెట్టకుండా చట్టపరమైన చర్యలు తీసుకొని కఠినంగా శిక్షిస్తామన్నారు. మోసపోయిన నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సాయం అందించారు. త్వరలో వారికి ప్రభుత్వం నుండి ఇంటి స్థలాలు ఇచ్చి వారికి ఇల్లు కట్టుకోవడానికి ఇందిరమ్మ ఇంటి పథకం ద్వారా 5 లక్షల రూపాయలు అందిస్తామని హామీ ఇవ్వడంతోపాటు భరోసా కల్పించారు. ఇకమీదట నిజామాబాద్‌లో ప్రభుత్వ భూముల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం సీరియస్‌గా ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు.

గణేష్ మండపాలకు అనుమతి తప్పనిసరి

నవతెలంగాణ-ముప్కాల్

గణేష్ మండపాలకు విద్యుత్ అనుమతి తీసుకోవాలని ముప్కాల్ విద్యుత్ అధికారి ఏఈ రవి కుమార్ అన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గణేష్ ఉత్సవాల సందర్భంగా నిర్వాహకులు మండపాలకు, తాత్కాలిక విద్యుత్ సరఫరాకోసం అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. మరింత సమాచారం కోసం స్థానిక విద్యుత్ కార్యాలయంలో సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

నేడు రామడుగు ప్రాజెక్ట్‌కు ఎమ్మెల్యే రాక

నవతెలంగాణ-ధర్పల్లి

గత వారం రోజుల క్రితం కురిసిన భారీవర్షలకు మండలంలోని రామడుగు ప్రాజెక్ట్ నిండి అలుగు పారుతున్న సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే డా.భూపతిరెడ్డి గురువారం ప్రాజెక్ట్ సందర్శనకు రానున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాలరాజ్ తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. ఆనవాయితీగా ప్రతియేడు ప్రాజెక్ట్ నిండి పొర్లుతున్న సందర్భంలో ఎమ్మెల్యే గంగమ్మకు ప్రత్యేక పూజలు చేయడంలో భాగంగా, అలాగే వర్షాల వల్ల రైతు సోదరులకు ఉన్న ఇబ్బందులను పరిశీలించేందుకు రానున్నట్లు తెలిపారు.

పాలకులు మారిన విద్య వ్యవస్థ తీరు మారలే

- ఏబీవీపీ నగర కార్యదర్శి కునాల్

నవతెలంగాణ-బోధన్

రాష్ట్రంలో పాలకులు మారిన విద్యా వ్యవస్థ తీరు, విద్యార్థుల ఇబ్బందులు మారడం లేదని ఏబీవీపీ నగర కార్యదర్శి కునాల్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ బోధన్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆగస్టు 31, సెప్టెంబర్1 తేదీలల్లో నల్గొండలో జరిగిన రాష్ట్ర కార్యవర్గ ససమావేశాల్లో విద్యారంగ స్థితిగతులపై చర్చించినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో పాలకులు మారిన నియంత పోకడలు పోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత పాలకులు విద్య రంగాన్ని పూర్తిగా విధ్వంసం చేశారని అన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ పథకాన్ని ఈ ప్రభుత్వం తూట్లు పొడిచే ప్రయత్నం చేయడం సిగ్గుచేటన్నారు. గత మూడు సంవత్సరాలుగా 7500 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెండింగ్‌లో ఉన్న ఈ ప్రభుత్వం ఏమి పట్టినట్టు వ్యవహరిస్తుందని ఆరోపించారు. రాష్ట్రంలో స్కాలర్‌షిప్ ద్వారా పదిహేను లక్షలపైగా విద్యార్థులు ఆధారపడి చదువుతున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం స్కాలర్‌షిప్ ఇవ్వకుండా పేద విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందన్నారు. స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో వెంకట్, శ్రీధర్, రమేష్, రాజు పాల్గొన్నారు.

చిన్నయ్య, పెద్దయ్యకు ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో చిన్నయ్య, పెద్దయ్యకు ప్రత్యేక పూజ కార్యక్రమాలను బుధవారం నిర్వహించారు. ప్రతి సంవత్సరం ఖరీఫ్ తొలిపంట మొక్కజొన్న చేతికి వచ్చే సమయంలో స్థానిక రైతులు చిన్నయ్య పెద్దయ్య పండుగను నిర్వహిస్తారు. గ్రామ శివారులో ఉన్న దేవుడి చెట్టు కింద ప్రత్యేకంగా తయారు చేయించిన రెండు కలప విగ్రహాల ప్రతిష్టించి వాటికి భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పంట బాగా చేతికొచ్చి, పశువులు చల్లంగా ఉండాలని మొక్కుకున్నట్లు ఈ సందర్భంగా సంఘ సభ్యులు తెలిపారు. అనంతరం అక్కడే వంటలు చేసుకుని సంఘ సభ్యులంతా సహపంక్తి భోజనాలు చేశారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం పెద్దమనుషులు కొత్తపల్లి అరుణ్, బట్టు అంజయ్య, సార్గల రమేష్, సుంకర్ రాజేశ్వర్, కొత్తపల్లి అశోక్, లోలపు సుమన్, జిన్న రాజు, జిన్ను బావులు, సుంకరి కృష్ణ, బట్టు దయానంద్, జిన్న రమేష్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను విష జ్వరాల నుంచి కాపాడాలి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

గురుకుల, సంక్షేమ హాస్టల్స్, కేజీబీవీ విద్యార్థులకు విష జ్వరాల నుంచి కాపాడాలని ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అంజలి, రఘురాం అన్నారు. బుధవారం ఎఐఎస్ఎఫ్ అధ్వర్యంలో గురుకుల, సంక్షేమ హాస్టల్, కేజీబీవీలో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అంజలి, రఘురాం మాట్లాడుతూ.. గత నాలుగు రోజుల నుంచి వర్షాలు పడటం వలన జిల్లా వ్యాప్తంగా గురుకుల, సంక్షేమ హాస్టల్స్, కేజీబీవీ పాఠశాల కళాశాలలో విద్యార్థులకు విష జ్వరాలు వస్తున్నాయి. కాబట్టి వెంటనే అధికారులు స్పందించి విద్యార్థులకు హాస్టల్స్ పరిసర ప్రాంతాలలో పరిశుభ్రంగా ఉంచాలని దాంతోపాటు విద్యార్థులకు అవసరమైనటువంటి మంచినీటి సౌకర్యం, మెనూ ప్రకారం భోజనాలు అందించాలని కోరారు. ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో ఏఎన్ఎం, ఆర్.ఎం.పి డాక్టర్లు 24 గంటల పాటు విద్యార్థులకు అందుబాటులో ఉండేటట్టుగా చూడాలని అన్నారు. హాస్టల్ వార్డెన్ జిల్లా వ్యాప్తంగా సమయపాలన పాటించకుండా కాలయాపన చేస్తున్న వార్డెన్ పైన చర్యలు తీసుకోవాలని దాంతో పాటు మెనూ పాటించని వారిపైన కూడా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమాలో ఏఐఎస్ఎఫ్ నగర సహాయ కార్యదర్శి నవీన్ కృష్ణ, నాయకులు శివాజీ, స్వామి, పాల్గొన్నారు.

రుణమాఫీ చెక్కులు అందజేత

నవతెలంగాణ-ముప్కాల్

రెంజర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా రుణమాఫీ పొందిన రైతులకు సొసైటీ అధ్యక్షులు కోమటిశెట్టి గంగాధర్ బుధవారం చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సొసైటీ ద్వారా అనేక లాభాలు ఉన్నాయని, వాటిని సొసైటీ పరిధిలోనిరైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు, సెక్రటరీ కే.గంగాధర్, రైతులు పాల్గొన్నారు..

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చూడాలి

- డిఎల్‌పిఓ



మాట్లాడుతున్న డిఎల్‌పిఓ

నవతెలంగాణ-బాల్కొండ

మండల పరిధిలో చిట్టాపూర్ గ్రామంలో బుధవారం ఆర్మూర్ డివిజనల్ పంచాయతీ అధికారి శివకృష్ణ ఆకస్మికంగా సందర్శించారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ గంగా మోహన్, గ్రామపంచాయతీ కార్యదర్శి సాయి కృష్ణ, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రక్షిత మృతిపై విచారణ చేపట్టాలి

- కలెక్టర్ కార్యాలయం ఎదుట విద్యార్థిసంఘాల నిరసన, వినతి

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ/డిచ్‌పల్లి



మాట్లాడుతున్న విద్యార్థి సంఘాల నాయకులు

వ్యవసాయ పాలిటెక్నిక్ విద్యార్థిని రక్షిత మృతిపై ఉన్నత అధికారి ద్వారా సమగ్ర విచారణ చేపట్టాలని పిడిఎస్‌యు, ఎఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, ఎఐపిఎస్‌యు వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన తెలిపారు. అనంతరం కలెక్టరేట్ ఏవోకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నామాల అజాద్, ఎఐపిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు బోడ.అనిల్ మాట్లాడుతూ.. అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థి రక్షిత మృతిపై ఉన్నత విద్యాశాఖ అధికారితో ప్రత్యేకంగా ఒక కమిటీ వేసి సమగ్రమైన విచారణ జరపాలని, విద్యార్థి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఉన్నత అధికారిని నియమించి సమగ్ర విచారణ చేపట్టి విద్యార్థిని కుటుంబానికి న్యాయం చేయాల్సిందిగా డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రఘురాం, పిడిఎస్‌యు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నరేందర్, డాక్టర్ కర్క గణేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి విగ్నేష్, పిడిఎస్‌యు జిల్లా ఉపాధ్యక్షులు ఎల్.అనిల్ కుమార్, జిల్లా కోశాధికారి నిఖిల్, ఎఐపిఎస్‌యు నగర కార్యదర్శి సందీప్, ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షురాలు అంజలి, పిడిఎస్‌యు నాయకులు నాగేష్, నసీర్, మంగా, అర్చన, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థిని రక్షిత మృతిపై సిపి నేతృత్వంలో విచారణ చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్ అన్నారు. బుధవారం సిపిఐ జిల్లా కార్యాలయంలో ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రుద్రూర్ వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్న రక్షిత మృతి ఘటనపై సమగ్ర విచారణ జరపాలని, హాస్టల్లో ఆ ఒక్క రోజే సీసీ కెమెరాలు పనిచేయకపోవడం, తల్లిదండ్రులు వచ్చేంతవరకు మృతదేహాన్ని ఆపకుండా ఆసుపత్రికి తరలించడం పట్ల అనుమానాలకు తావిస్తుందన్నారు. జరిగిన ఘటన పట్ల జిల్లా సిపి (జిల్లా పోలీస్ కమిషనర్), ఉన్నత విద్యాశాఖ అధికారుల నేతృత్వంలో సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకొని రక్షిత కుటుంబానికి న్యాయం చేయాలని తెలిపారు. సమావేశంలో సిపిఐ జిల్లా నాయకులు బి.రఘురాం, సురేష్, ఆలీ ఇమ్రాన్, ఫిరోజ్ పాల్గొన్నారు.

సంతకాల సేకరణ..

డిచ్‌పల్లి : ప్రభుత్వ విద్యార్థుల అతహత్యలపై ప్రభుత్వం దృష్టి సారించాలని పిడిఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ అన్నారు. రక్షిత మృతిపై సమగ్ర దర్యాప్తు చేయాలని, ప్రభుత్వం విద్యార్థి కుటుంబానికీ న్యాయం చేయాలని డిచ్‌పల్లి ప్రభుత్వ ఇంటర్ కాలేజీలో విద్యార్థులతో సంతకాల సేకరణ కార్యక్రమం బుధవారం చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. రుద్రూర్ వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలలో పనిచేసే వారిని భయభ్రాంతులకు గురిచేస్తున్న ప్రిన్సిపాల్‌ను విధుల నుంచి తొలగించాలని, విద్యార్థి కుటుంబానికి ప్రభుత్వం రూ.50లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఇటువంటి ఘటనలు జరగకుండా ప్రభుత్వం పటిష్టమైన చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో పి.వై.యల్ జిల్లా సహాయ కార్యదర్శి సాయినాథ్, పిడిఎస్‌యూ నాయకులు ప్రిన్స్, రవీందర్, రాకేశ్, నితిన్, సాయి, మౌనిక, సౌమ్య, లహరి, నికిత, నవ్య, బిందు, పండు, విద్యార్థులు, పాల్గొన్నారు.

నిలిచిపోయిన రాకపోకలు



నిలిచిపోయిన వాహనాలు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

గత ఐదు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు చెరువులు, కుంటలు, అలుగులు పోర్లి పొంగుతున్నాయి. ఇందల్‌వాయి మండలంలో కురుస్తున్న భారీ వర్షానికి గన్నారం చెరువు అలుగు పొంగిపొర్లడంతో గ్రామానికి వెళ్లే 'చిన్న వాగు ఉధృతంగా ప్రవహించడంతో బుధవారం మూడు గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు రాకపోకలను నిలిపేశారు. అనునిత్యం నిజామాబాద్ నుంచి మండలంలోని నల్లవెల్లి గ్రామానికి ఉదయం వెళ్లే బస్సు గ్రామ శివారులో ఆగిపోవడంతో ప్రజలు, ప్రయాణికులు ఇబ్బంది పడ్డారు. మధ్యాహ్నం 1గంట నుంచి వాగు ప్రవాహం తగ్గడంతో గ్రామ సేవకులు, ఇందల్‌వాయి ఎస్‌హెచ్‌ఓ మనోజ్‌కుమార్, పోలీస్ సిబ్బందితో కలిసి వాగు వద్ద నుంచి ప్రయాణికులను చేరవేశారు. తక్షణమే ఎమ్మెల్యే బ్రిడ్జి నిర్మాణంకు నిధులు మంజూరు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

కందకుర్తి గోదావరిని పరిశీలించిన ఎమ్మెల్యే



మాట్లాడుతున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని కందకుర్తి గోదావరి త్రివేణి సంగమం వరదనీటితో పొంగిపొర్లుతుండగా బుధవారం మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే పి.సుదర్శన్‌రెడ్డి సందర్శించి పరిస్థితులను సమీక్షించారు. రెంజల్ మండలానికి చెందిన సుమారు 1000 ఎకరాలు ముంపుకి గురయ్యాయని అధికారులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తక్షణ చర్యలు చేపడుతుందన్నారు. విపత్కర పరిస్థితుల్లో వరద ఉధృతిని తగ్గించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. వచ్చే రబి పంటకు సైతం సాగునీటిని అందించే విధంగా కెపాసిటీకి మించిన నీటిని ఎస్సారెస్పీ ప్రాజెక్టు ద్వారా నీటిని వదిలి వేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముబీన్ ఖాన్, మండల ప్రత్యేక అధికారి వాజిద్ హుస్సేన్, తాహెర్‌బిన్ హందాన్, మానాల మోహన్‌రెడ్డి, ఆర్డీవో రాజేశ్వర్, నీటిపారుదల శాఖ అధికారి, వ్యవసాధికారి లక్ష్మీకాంత్‌రెడ్డి, తహసీల్దార్ శ్రావణ్ కుమార్, ఎంపీడీవో శ్రీనివాస్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్లిన ఉద్యోగులకు ఘన సన్మానం

నవతెలంగాణ-బోధన్

బోధన్ మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధిహామీలో విధులు నిర్వహిస్తున్న కంప్యూటర్ ఆపరేటర్ శ్రీలత, టెక్నికల్ అసిస్టెంట్ అల్తాఫ్ లు బదిలీపై వెళ్లడంతో కార్యాలయ సిబ్బంది వారిని ఘనంగా సన్మానించారు.అలాగే బోధన్ కు బదిలీపై వచ్చిన కంప్యూటర్ ఆపరేటర్ లక్ష్మణ్ కు సాదారంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ హేమలత, ఫీల్డ్ అసిస్టెంట్ లు తదితరులు పాల్గొన్నారు.

క్రీడా దుస్తులు వితరణ

నవతెలంగాణ-ముప్కాల్



విద్యార్థులకు క్రీడాదుస్తులు అందజేసిన పలువురు

ముప్కాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఉమ్మడి బాల్కొండ అంతర పాఠశాలల క్రీడోత్సవాల సందర్భంగా ముప్కాల్‌కు చెందిన ముస్కు ముత్తెన్న రూ.20 వేల రూపాయల విలువ చేసే 40 జతల క్రీడా దుస్తులను బుధవారం విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు గంగారాం విరాళ దాత ముస్కు ముత్తెన్నకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు కె.ప్రసాద్, జిల్లా కబడ్డీ జనరల్ సెక్రెటరీ గంగాధర్ రెడ్డి, మోతె గంగారెడ్డి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు 5 లక్షల ఆర్థిక సహాయం అందించాలి

- అర్బన్ ఎమ్మెల్యే

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ



కూలిన ఇల్లుని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ధన్‌పాల్

ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల కారణంగా నగరంలో పలు చోట్ల ఇళ్ళు కూలిపోవడంతో అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా కోటగల్లిలో రెండు రోజుల కింద పసికంటి రాజేష్ ఇళ్ళు కూలిపోవడంతో బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం జరిగిన సంఘటనపై ఆర్‌డీఓతో ఫోన్‌లో మాట్లాడారు. ఎమ్మెల్యే ఇప్పటివరకు నష్టపోయిన బాధిత కుటుంబాలు ఎన్ని అడగగా తడపడిన ఆర్‌డిఓపైన మండిపడ్డారు సాయంత్రం వరకు నివేదిక ఇవ్వాలన్నారు, నష్టపోయిన బాధిత కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవాలని ఆదేశించారు. అనంతరం మీడియా తో మాట్లాడుతు ఇటీవల కురుసరున్న భారీ వర్షాల కారణంగా నగరంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా మున్సిపల్ సమీక్షా సమావేశం నిర్వహించి అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ముఖ్యంగా నగరంలో శిథిలావస్థలో ఉన్న ఇళ్లపై దృష్టి పెట్టాలని, ఎటువంటి ఆస్తి, ప్రాణ నష్టం జరగకముందే చర్యలు తీసుకోవాలని టౌన్ ప్లానింగ్ అధికారులకు సూచించామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం బాధిత కుటుంబాలకు యుద్ధప్రాతిపదకన ఇళ్ళ నిర్మాణానికి 5 లక్షల ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు. నగరంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను వెంటనే బాధిత కుటుంబాలకు, అర్హులైన ప్రజలకు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి నష్టపరిహారం కింద రావాల్సిన ఆర్థిక సహాయం త్వరగా అందేలా చూస్తానని, కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని తన వంతు ఆర్థిక సహాయం చేసి భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గసభ్యులు పల్నాటి కార్తీక్,అంత రెడ్డి హరీష్ రెడ్డి, భాను, సురేష్, సుగంధం హరీష్, భాస్కర్, మఠం పవన్, ముందడ పవన్, మరవర్ కృష్ణ, బాబీ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

మద్యం సేవించిన వ్యక్తి మృతి

నవతెలంగాణ-కంఠేశ్వర్

మద్యం సేవించిన వ్యక్తి మృతి చెందినట్లు మూడవ పోలీస్ స్టేషన్ ఎస్ఐ మహేష్ బుధవారం తెలిపారు. మాణిక్ భండార్ గ్రామానికి చెందిన జంగం (42) మంగళవారం రాత్రి దుబ్బలోని ఏంవిఆర్ వైన్స్ పక్కన ఉన్న పర్మిట్ రూమ్ లో మద్యం సేవించాడు. అనంతరం వాంతులు చేసుకోవడంతో ఒక్కసారిగా ఊపిరాడక మృతి చెందినట్లు తెలిపారు. అక్కడే ఉన్న వాచ్ మెన్ గమనించి పోలీసులకు సమాచారం అందించారు. ఈ మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

అధికారులను సన్మానించిన న్యాయవాది

నవతెలంగాణ-భిక్కనూర్


అధికారులను సన్మానిస్తున్న న్యాయవాది

భిక్కనూరు మండలంలో ఇటీవల కాలంలో కురిసిన భారీ వర్షానికి మండల అధికారులు ఎమ్మార్వో శివప్రసాద్, ఎస్సై సాయికుమార్, ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి ప్రజలకు అందుబాటులో ఉండి ముంపు బాధితులను ప్రాణాలను పణంగా పెట్టి రక్షించడం, బాధితులకు పునరావాసం, భోజన వసతి సౌకర్యాలు, వర్షంలోనూ ప్రజల కోసం పనిచేయడానికి గుర్తించిన పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది రాజబాబు గౌడ్ బుధవారం శాలువాతో అధికారులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల సిబ్బంది, గ్రామస్తులు, తదితరులు ఉన్నారు.

పోచారం ప్రాజెక్టును పరిశీలించిన అడిషనల్ కలెక్టర్

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్



నాగిరెడ్డిపేట మండలంలోని పోచారం ప్రాజెక్టును బుధవారం కామారెడ్డి అడిషనల్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి పరిశీలించారు ఈ సందర్భంగా ప్రాజెక్టు సామర్థ్యం ప్రాజెక్టులోకి వస్తున్న ఇన్‌ఫ్లో తదితర వివరాలను ప్రాజెక్టు ఏఈ శ్రీకాంత్ అడిగి తెలుసుకున్నారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని పలు శాఖల అధికారులకు ఆదేశించారు. ఆయన వెంట తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో ప్రభాకర్ చారి ఉన్నారు.

మహిళాలు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలి


మిల్క్ పార్లర్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న పలువురు

నవతెలంగాణ-దోమకొండ

మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు జీవనోపాదులను పెంచి వారి కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి కోసం కృషి చేయాలని డిఆర్‌డివో మురళి కృష్ణ అన్నారు. దోమకొండ మండలంలోని ముత్యంపేట్ గ్రామంలో రాజోలి భారతి మెంబర్ ఏర్పాటు చేసిన మహిళా శక్తి శ్రీ రాజరాజేశ్వరి మిల్క్ పార్లర్ సెంటర్‌ను బుధవారం ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి అడిషనల్ డిఆర్‌డిఓ మురళీకృష్ణ మాట్లాడుతూ మహిళాల అభివృద్ధి కోసం అందించే బ్యాంకు లింకేజి, గ్రామ సంఘము స్త్రీ నిధి రుణాలు సద్వినియోగం చేసుకొని గ్రామ సంఘము సభ్యులు ఆర్థికంగా బలోపేతం కావాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాలలో పాల పదార్థాలు అందుబాటులో ఉండేందుకు, మహిళా సంఘం సభ్యుల లబ్ధిదారులు ఆర్థికంగా ఎదగాలని ఉద్దేశంతో ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపియం వకుళ, ఏపియం రాజు, గ్రామ పెద్దలు మండల సమాఖ్య అధ్యక్షురాలు లక్ష్మి, సీసీ లు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

పంట నష్టం వివరాలు సేకరణ

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలో ఇటీవల కురిసిన భారీ వర్షానికి పంట నష్టం జరిగిన వివరాలను మండల వ్యవసాయ అధికారి రాధ గ్రామాలలో పంటలను పరిశీలించి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ మండలంలో కాచాపూర్ గ్రామంలోని భవాని చెరువు సమీపంలో 20 ఎకరాలు, ఈదులకుంట చెరువు సమీపంలో 15 ఎకరాల వరి పంట నష్టం జరిగిందని తెలిపారు. మండలంలో పూర్తి పంట నష్టం వివరాలు సేకరించి జిల్లా అధికారులకు తెలియజేశామని, నష్టం జరిగిన వారికి ప్రభుత్వం నుండి నష్ట పరిహారం అందే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ పంట పరిశీలనలో ఏ ఈ ఓ ప్రియాంక, రైతులు, తదితరులు ఉన్నారు.

మద్యం సేవించి వాహనం నడిపితే చర్యలు తప్పవు

నవతెలంగాణ-భిక్కనూర్

మద్యం సేవించి వాహనం నడిపితే చర్యలు తప్పవని ఎస్సై సాయికుమార్ హెచ్చరించారు. మంగళవారం రాత్రి వాహనాల తనిఖీలలో భాగంగా మద్యం సేవించి వాహనం నడుపుతున్న మండలానికి చెందిన ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ తనిఖీలలో ఎస్సై తో పాటు పోలీస్ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

ఉన్నత శిఖరాలు అధిరోహించాలి


సన్మానించిన పలువురు

నవతెలంగాణ-భీంగల్ రూరల్

భీంగల్ పట్టణ కేంద్రంలోని ఎస్సార్ జూనియర్ కళాశాలలో బుధవారం ఫ్రెషర్స్ పార్టీ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ రణదేవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా బి.సి స్టడీ సర్కిల్ డైరెక్టర్ వెంకన్న కళాశాల కరస్పాండెంట్ నవీన్ యాదవ్ హాజరై మాట్లాడారు. విద్యార్థుల ఉద్దేశించి జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించిలని సూచించారు. విద్యార్థులకు కళాశాల విద్యలో ఇంటర్మీడియట్ విద్యఅనేది చాల కీలకం అని, ఇక్కడే విద్యార్థులు ఒక లక్ష్యం ఏర్పాటుచేసుకొని దానికి అనుగుణంగా డాక్టర్, ఇంజనీర్ గాని లాయర్ గాని తాము అనుకున్న విధంగా చదివి సమాజానికి మార్గ నిర్దేశకులు తయారు కావాలని ఆకాక్షించారు. అలాగే ఫ్రెషర్స్ పార్టీ కార్యక్రమంలో విద్యార్థులు ఆట, పాటలతో నృత్యాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల, అధ్యాపకులు స్రవంతి, శ్రీనివాస్, సంతోష్ సహన, అలేఖ్య, అమూల్య, లావణ, వీణ, ఆకాశ్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

బద్ది పోచమ్మ ఆలయానికి విరాళం

నవతెలంగాణ-భిక్కనూర్

భిక్కనూర్ పట్టణ కేంద్రంలోని పాత హరిజనవాడ కాలనీలో ఉన్న బద్ది పోచమ్మ ఆలయ నిర్మాణంలో భాగంగా పట్టణానికి చెందిన సమాచార హక్కు రక్షణ చట్టం జిల్లా ప్రతినిధి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు రవీందర్ ఆలయ చుట్టు సీసీ రోడ్డు, గ్రానైట్ టైల్స్ వేయించడానికి విరాళం అందజేశారు. అలాగే ఇటీవల కాలంలో కాలనీలో మరణించిన స్వామి కుటుంబానికి 10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మహాలింగం, లింగం, శేఖర్, బాలరాజు, రంజిత్, తదితరులు ఉన్నారు.

భారీ వర్షానికి తడిసిన పుస్తకాలు


వర్షం పడి తడిసిన పుస్తకాలు

నవతెలంగాణ-రామారెడ్డి

గత నాలుగైదు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షానికి పాఠశాలలోని వస్తువులతోపాటు పుస్తకాలు తడిసి ముద్దయ్యాయి. మండలంలోని స్కూల్ తాండ జిల్లా పరిషత్ పాఠశాలకు డ్రైనేజీ లేకపోవడంతో, వర్షానికి చుట్టుపక్కల నుండి వచ్చిన నీటితోపాటు పాఠశాల ఆవరణ నీరు తరగతి గదుల్లోకి వర్షపు నీరు వెళ్లడంతో, బుధవారం పాఠశాల పునర్ ప్రారంభం కావడంతో పాఠశాల గదులను, వస్తువులను శుభ్రం చేసి, తడిసిన పుస్తకాలు, పలు రికార్డులను ఆర పెట్టారు. ప్రభుత్వం వెంటనే పాఠశాలకు డ్రైనేజీ ఏర్పాటు చేయాలని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు కోరుతున్నారు.

అధికారుల సాక్షిగా గ్రామం పేరు ఖూనీ..

నవతెలంగాణ-నసురుల్లాబాద్



కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గంలో నూతనంగా ఏర్పడిన నసురుల్లాబాద్ మండలం పేరును అధికారుల సాక్షిగా గ్రామం పేరును కూని చేస్తున్నారంటూ గ్రామస్తులు అధికారులపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. మండల ప్రజల సౌలభ్యం కోసం ఏర్పాటు చేసిన ప్రభుత్వం మండల సమీకృత సముదాయ భవనం నిర్మాణం చేసింది. సమీకృత భవనంపై నసురుల్లాబాద్ మండలంకు బదులుగా నసరుల్లబాద్ అని రాసి ఉండడంతో అధికారులపై కాంట్రాక్టర్‌పై ప్రజలు అసహనం వ్యక్తం చేశారు. రోడ్డు భవన్ల శాఖ అధికారులు నసురుల్లాబాద్ బదులుగా నశ్రుల్లాబాద్, మరి కొన్ని చోట్ల నస్రుల్లాబాద్ అని రాస్తున్నారు..

బాన్సువాడ ఆర్టీసీ బస్సులపైన వారికి నచ్చిన విధంగా రాస్తున్నారు. కొన్ని గ్రామ పంచాయతీ, పలు అధికార కార్యాలయాల బోర్డులపై మండల పేరు నసురుల్లాబాద్ రాయగా, మరి కొందరు నస్రుల్లాబాద్ అని రాఇస్తున్నారు. రహదారిపై గ్రామం పేరు తెలపడానికి తాటికాయంత అక్షరాలతో పెద్ద పెద్ద బోర్డులు ఏర్పాటు చేశారు. కానీ వారు రాసిన గ్రామం పేర్ల స్థానికులకు నవ్వు తెప్పిస్తున్నాయి. కనీస అవగాహన లేకుండా ఊరి వారిని సంప్రదించకుండా తమకు ఇష్టం వచ్చినట్లుగా బోర్డులు ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు గ్రామం పేరును సరి చేసేందుకు కృషి చేయాలని.. గ్రామం పేరు తప్పుగా రాఇస్తున్నా వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

గణేష్ ఉత్సవాలను శాంతి యుతంగా నిర్వహించుకోవాలి

నవతెలంగాణ-సదాశివనగర్


మాట్లాడుతున్న పోలీసులు

గణేష్ ఉత్సవాలను ప్రజలు శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని సదాశివనగర్ సీఐ సంతోష్ కుమార్ అన్నారు. మండలంలోని రైతు వేదికలో బుధవారం నిర్వహించిన శాంతి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. పోలీస్‌శాఖ ఆదేశాల మేరకు గ్రామాల్లో వినాయక మండపాల వద్ద ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీస్ శాఖ తరపున ముందస్తు చర్యలు తీసుకుంటామన్నారు. గణేష్ ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా అన్ని వర్గాల ప్రజలు సహకరించాలన్నారు. గణేష్ మండపాల నిర్వాహకులు విగ్రహాల ఏర్పాటుకు అవసరమైన అనుమతులు తీసుకోవాలన్నారు. వినాయక విగ్రహాల ఏర్పాటు కోసం నిర్వాహకులు సంబంధిత పోర్టల్‌లో అన్ని వివరాలు పొందుపరిచి అప్లికేషన సంబంధిత పోలీస్‌స్టేషనలో అందజేయాలని సూచించారు. గణేష్ మండపాల ఇసుక ఉంచుకోవాలని ఎస్సై రంజిత్ కుమార్ సూచించారు. కరెంట్ వైర్లు మంచి వి బిగించుకోవాలి. కార్యక్రమంలో తహసీల్దార్ గంగసాగర్,ఎంపీడీఓ సంతోష్ కుమార్,ఎస్సై రంజిత్ వినాయక మండపాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం విద్యారంగాన్ని ఆదుకోవాలి

నవతెలంగాణ-దోమకొండ

పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ లను ప్రభుత్వం వెంటనే విడుదల చేయలని, ప్రభుత్వ విద్యారంగాన్ని ఆదుకోవాలని ఏబీవీపీ మండల కన్వీనర్ రాకేష్ అన్నారు. దోమకొండ మండల కేంద్రంలో బుధవారం విలేకరుల సమావేశం బుధవారం నిర్వహించి మాట్లాడారు. రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడి 8 నెలలు గడుస్తున్న కనీసం విద్యారంగంపై చిత్తశుద్ధి లేదని తెలంగాణలో మద్యానికి మంత్రి ఉన్నాడు గాని విద్యారంగానికి విద్యా శాఖ మంత్రిని కేటాయించుకోలేని దుస్థితికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దిగజారిపోయిందని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా 8500 కోట్లు ఫీజు రీయంబర్‌మెంట్ స్కాలర్షిప్లు పెండింగ్ లో ఉన్నాయని వీటిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శిథిలావస్థలో ఉన్నాయని, కనీసం మౌలిక వసతులు లేని పరిస్థితి మరోవైపు ఇంజనీరింగ్ కళాశాలలో ఇష్టానుసారంగా బి కేటగిరి పేరుతో లక్షలు వసూళ్లు చేస్తూ వ్యాపారం చేస్తున్న ఈ ప్రభుత్వాన్ని నిద్రమత్తు వదలడం లేదని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించకుంటే అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో అనేక రకాల ఉద్యమాలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు. ఏబీవీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.


కోతకు గురైన రోడ్డు


రాకపోకలకు ప్రమాదంగా మారిన రోడ్డు

ప్రమాదం జరిగే వరకు పట్టించుకోరా

- కోతకు గురైన రోడ్డు

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

మండల కేంద్రం నుంచి కాటేపల్లి, అల్లాపూర్ గ్రామానికి వెళ్లే పంచాయతీ రాజ్ రోడ్డు గత నాలుగు రోజుల ఎడతెరపు లేకుండా కురుస్తున్న భారీ వర్షానికి మల్కాపూర్ శివారులో నిర్మించిన చెక్‌డ్యామ్ వద్ద పక్కనే ఉన్న పొలంలో నుంచి చెక్‌డ్యామ్ కాల్వలో పడేవిధంగా రైతు పైప్‌లైన్ ఏర్పాటు చేశారు. ప్రమాద స్థాయిలో నీరు పారడం వలన రోడ్డు తెగిపోయింది. ఈ మార్గంలో ప్రజలు, విద్యార్థులు మండల కేంద్రానికి, వేరే మండలానికి పనుల కోసం, చదువుల కోసం ప్రైవేట్ వాహనాలలో రాకపోకలు సాగిస్తుంటారు. గతంలో కురిసిన వర్షాలకే రోడ్డు కోతకు గురికావడం జరిగిందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటి వరకు ఆ రోడ్డు వైపు కన్నెత్తి చూడకపోవడంతో పలు గ్రామాలలోని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి ఎలాంటి ప్రమాదం జరగకముందే రోడ్డుని మరమ్మత్తు చేయించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఖైరతాబాద్‌కు తరలిన ట్రాన్స్‌కో ఉద్యోగులు

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

చలో విద్యుత్ సౌధా మహా ధర్నాలో భాగంగా నాగిరెడ్డిపేట నుంచి ట్రాన్స్‌కో ఉద్యోగులు భారీ ఎత్తున తరలి ఖైరతాబాద్‌కు బుధవారం వెళ్లారు. పదోన్నతులు వెంటనే సమీక్షించాలి మెరిట్ ప్రకారం సీనియార్టీలు వెంటనే ప్రకటించాలని పలు రకాల డిమాండ్లతో ధర్నాకు తరలినట్లు ట్రాన్స్‌కో మనోరంజన్ లైన్ ఇన్‌స్పెక్టర్ సురేందర్ తెలిపారు. నల్ల చొక్కాలు ధరించి ధర్నాకు తరలినట్లు వారు పేర్కొన్నారు.

పండగలు శాంతియుతంగా జరుపుకోవాలి

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

పండగలు శాంతియుతంగా జరుపుకోవాలని ఎల్లారెడ్డి సీఐ రవీందర్ నాయక్ బుధవారం అన్నారు. మండల కేంద్రంలో గల పోలీస్ స్టేషన్‌లో సిఐ రవీందర్ నాయక్ గణపతుల నిర్వాహకులతో ముస్లిం సోదరులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పండగలు కలిసిమెలిసి శాంతియుతంగా చేసుకోవాలని అన్నారు. అదేవిధంగా మండపాల వద్ద కచ్చితంగా నిఘా ఏర్పాటు చేసుకోవాలని ఆయన తెలిపారు. మండపాలు నిర్వహించే ప్రతి ఒక్కరూ వారి పేర్లను పోలీస్ స్టేషన్లో నమోదు చేసుకోవాలన్నారు. గణపతిల వద్ద డీజేలకు అనుమతి లేదని ఊరేగింపులో డీజే వాడకూడదని ఆయన అన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్ ఎస్ఐ మల్లారెడ్డి ఉన్నారు.

మార్కెట్ కమిటీ చైర్ పర్సన్‌కు సన్మానం

నవతెలంగాణ-నాగిరెడ్డిపెట్

ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్‌గా నియమితులైన మారెడ్డి రజిత వెంకటరామిరెడ్డిను ఆత్మకూరు మాజీ సర్పంచ్ బాల్‌రెడ్డి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు బుధవారం తెలిపారు. ఆయన వెంట రవీందర్ రెడ్డి, వసంత రెడ్డి, సుభాన్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, నారాయణరెడ్డి, ఉన్నారు.

పోషకాహారంతో ఆర్యోగం

నవతెలంగాణ-మద్నూర్

మండలంలోని గ్రామపంచాయతీ పరిధిలో పోషణ బి పడాయి బి అనే అంశంలో భాగంగా గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీవో రాణి సమక్షంలో పోషణ మాసం కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ సందీప్‌కుమార్ అంగన్వాడీ సూపర్‌వైజర్ కవిత, ఏఎన్ఎం, అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు, కిశోర బాలికలు, గర్భిణీలు, బాలింతలు, పాల్గొన్నారు. సూపర్వైజర్ కవిత మాట్లాడుతూ.. సరైన పోషకాహారం ప్రతి ఒక్కరూ గర్భిణీలు, బాలింతలు, పిల్లలు, కిశోర బాలికలను తీసుకోవడం వల్ల ఆరోగ్యం వంతులు అవుతారని అంగన్వాడీలో ఇచ్చే పౌష్టికాహారం తీసుకోవడం వల్ల గర్భిణీలో ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనిస్తారని తెలిపారు. బిడ్డ పుట్టిన వెంటనే ముర్రు పాలు పటించాలని సూచించారు.

ఉత్తమ ఉపాధ్యాయునిగా స్కూల్ తండా ఉపాధ్యాయుడు

నవతెలంగాణ-రామారెడ్డి

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా మండలంలోని స్కూల్ తాండ జిల్లా పరిషత్ పాఠశాలలో ఆంగ్ల మాధ్యమం బోధిస్తున్న విట్ట బోయిన అనిల్ కుమార్ ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 5న జిల్లా కేంద్రంలో జరిగే ఉపాధ్యాయ దినోత్సవం రోజు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా సన్మానం తో పాటు, అవార్డు తీసుకోనున్నట్లు ఆయన పేర్కొన్నారు. తోటి ఉపాధ్యాయుల తో పాటు, విద్యార్థి తల్లిదండ్రులు ఆయనను అభినందించారు.

గురుకుల కళాశాలలో డిగ్రీ స్పాట్ అడ్మిషన్స్

నవతెలంగాణ-సదాశివనగర్

సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల మర్కల్ నందు సెప్టెంబర్ 5,6వ తేదీలలో విద్యా సంవత్సరం 2024-25 లో డిగ్రీ మొదటి సంవత్సరానికి గాను మిగిలిపోయిన సీట్లకు గాను స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ డాక్టర్ సి శోభారాణి ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. బీఎస్సీ, బీకాం, బిఏ లకు సంబంధించిన వివిధ గ్రూపుల్లో చేరుటకై వెనుకబడిన తరగతులకు చెందిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

వ్యవసాయ మార్కెట్ కమిటీకి నూతనంగా ఎన్నికైన చైర్మన్‌కు సన్మానం


సన్మానిస్తున్న పలువురు

నవతెలంగాణ-గాంధారి

గాంధారి వ్యవసాయమార్కెట్ కమిటీకి నూతన చైర్మన్‌గా ఎన్నికయిన పరమేష్‌ను శాలువాతో కాంగ్రెస్ నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ సాయికుమార్, గాంధారి తాజా మాజీ సర్పంచ్ మమ్మాయి సంజీవ్ యాదవ్, సొసైటీ డైరెక్టర్ గాండ్ల లక్ష్మిన్ తదితరులు పాల్గొన్నారు.

వార్డ్ విభజన పనులు పూర్తి చేయాలి

నవతెలంగాణ-నసురుల్లాబాద్

మండలంలోని సంగెం, అంకోల్ తండా గ్రామంలో మండల ఇన్‌చార్జి ఏపీడీవో సూర్యకాంత్ బుధవారం పర్యటించారు. సంగెం గ్రామ పంచాయతీలో త్వరలో జరగనున్న వార్డుల విభజనపై పంచాయతీ కార్యదర్శి అనిల్‌ను అడిగి తెలుసుకున్నారు. వార్డు విభజన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం అంకోల్ తండాలో పారిశుధ్య పనులు అంగన్వాడీ సెంటర్, స్కూల్, ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను తనిఖీ చేశారు. కార్యదర్శి ముఖిద్, హెడ్ మాస్టర్ బాలరాజు, అంగన్వాడీ టీచర్, తదితరులు పాల్గొన్నారు.

పండగలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

నవతెలంగాణ-మద్నూర్

వినాయక చవితి, బతుకమ్మ, దసరా పండగలు వరుసగా ఉన్న నేపథ్యంలోఉమ్మడి మండల ప్రజలు ప్రశాంత వాతావరణంలో సంతోషంగా జరుపుకోవాలని పోలీస్, రెవెన్యూ శాఖల అధికారులు కోరారు. బుధవారం మండల కేంద్రంలో గల రైతు వేదికలో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మద్నూర్, డొంగ్లి తహసీల్దార్‌లు, ఏండి ముజీబ్, రేణుకా చౌహాన్, ఉమ్మడి మండల ఎంపీడీవో రాణి, బిచ్కుంద సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నరేష్, ఎస్సై విజయ్ కొండ పాల్గొని మాట్లాడారు. మండల ప్రజలు, యువకులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎలాంటి అల్లర్లు, ఘర్షణలు, అశాంతి కార్యక్రమాలకు పాల్పడకుండా బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. శాంతి కమిటీ సమావేశంలో ఉమ్మడి మండలంలోని ఇరు మండలాలకు చెందిన వివిధ పార్టీల ప్రతినిధులు, గణేష్ మండలా నాయకులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం కొత్త ఏజెన్సీ ఏర్పాటు

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

మండల కేంద్రంలో గల ఆదర్శ పాఠశాలలో మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకుడిని మార్చినట్లు ఎంఈఓ వెంకటేశం బుధవారం తెలిపారు. గతంలో మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వహించిన రియాజుద్దీన్ సెప్టెంబర్ ఒకటో తారీకు నుంచి ఏజెన్సీ నిర్వహణ ఆపేయడంతో బుధవారం ఆదర్శ పాఠశాల వసతి గృహం నుంచి విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించడం జరిగిందని, గురువారం నుంచి కొత్త ఏజెన్సీ నిర్వాహకుడిని ఏర్పాటు చేసినట్లు ఎంఈఓ తెలిపారు.

మురుగునీరు నిలువ లేకుండా చూసుకోవాలి

- డీఎల్‌పిఓ సురేందర్


పరిశీలిస్తున్న డిఎల్‌పిఓ సురేందర్

నవతెలంగాణ-గాంధారి

మండలంలోని సర్వాపూర్ గ్రామాన్ని జిల్లా పంచాయతీ శాఖ అధికారి సురేందర్ బుధవారం సందర్శించారు. అనంతరం నిర్మాణంలో ఉన్న గ్రామపంచాయతీ భవనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలోని ప్రజలు పరిశుభ్రత పాటించాలని నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని ఆయన ప్రజలకు సూచించారు. వర్షాకాలం కారణంగా వ్యాధులు వ్యాపించే ప్రభావం ఉందని అధికారులు, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ సతీష్ రెడ్డి, ఎంపీడీవో రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌డిసీసీబీ భవన నిర్మాణానికి భూమి పూజ



నవతెలంగాణ-ఆర్మూర్

నియోజకవర్గంలోని వన్నెల్ (కె) గ్రామంలో ఎన్ డి సి సి బి బ్యాంకు నూతన భవన నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమాన్ని డిసిసిబి చైర్మన్ కుంట రమేష్ రెడ్డి బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర మార్క్‌ఫెడ్ చైర్మన్ మార గంగారెడ్డి, డిసిసిబి సీఈఓ, డైరెక్టర్లు, ఖుద్వాన్‌పూర్ కోపరేటివ్ చైర్మన్ కార్తీక్, డొంకేశ్వర్ చైర్మన్ భరత్, రైతులు పాల్గొన్నారు.

వర్షం ధాటికి బురద మయమైన రోడ్డు

- పట్టించుకోని కాంట్రాక్టర్

నవతెలంగాణ-మోపాల్



బురద నిండిన రోడ్డు

మండలంలోని సింగంపల్లి, చిన్నాపూర్ తదితర గ్రామాలకు వెళ్లే రోడ్డు బురద మయమైంది. బ్రిడ్జి వర్క్ నడుస్తున్న సమయంలో ప్రత్యామ్నాయంగా తాత్కాలికంగా ఇంకో రోడ్డు వేశారు. వర్షం దాటికి ఆ రోడ్డు కొట్టుకపోయింది. దీంతో బ్రిడ్జి పక్కన బురదమయం అయింది. ద్విచక్ర వాహనదారులకు అలాగే కాలి నడకన వెళ్లే వారికి నరకయాతన కనిపిస్తుందని స్థానికులు అంటున్నారు.. ఇప్పటికైనా కాంట్రాక్టర్ ఆ బ్రిడ్జిపైన మొరం పోసి రోడ్డు బాగుచేయాలని స్థానికులు కోరుతున్నారు.

రోడ్డుపై నుంచి పారుతున్న వరదనీరు



నవతెలంగాణ-మాక్లూర్

ఎడతెరిపిలేని వర్షాలకు మండల పరిధిలోని పలు గ్రామాల్లో పంట పొలాలు నీటిలో మునిగిపోగా, కొన్ని గ్రామాల్లో రహదారి పైనే వరద నీరు ప్రవహించింది. వరద నీరు రహదారిపై ప్రవహించడంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మండల కేంద్రంలోని అప్పి ఉప్పొంగింది. దీంతో మాక్లూర్ నుండి కృష్ణ నగర్ గ్రామల మధ్య రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా మారింది. మాందాపూర్ నుండి ధర్మోరా వెళ్లే రహదారిపై వరద నీరు చేరడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బంది తప్పలేదు. చిక్లి గ్రామంలో భారీ వర్షానికి యాపని బాలమ్మ అనే మహిళ పెంకుంటిల్లు కూలడంతో ఆర్ఐ శఫి వెళ్లి పరిశీలించారు.

బాధిత కుటుంబానికి చేయూత

నవతెలంగాణ-బోధన్

సాలూర మండల కేంద్రంలోని సాయినగర్ కాలనీలో గత వారం క్రితం సిలిండర్ పేలుడు సంఘటనలో సర్వస్వం కోల్పోయిన నిరుపేద కుటుంబానికి బుధవారం సాయినగర్ కాలనీ యూత్ ఆధ్వర్యంలో వంట సామాగ్రి, నిత్యవసర సరుకులు అందించారు. ఈ ఘటనలో గాయాలు అయిన సురేష్ అనే యువకునికి అర్థికంగా ఆదుకున్నారు. ఈ సందర్భంగా సాలూర గ్రామ పెద్దలు సంజీవ్ మాట్లాడుతూ తమ సర్వం కోల్పోయి రోడ్డున పడ్డ నిరుపేద కుటుంబనికి మేము ఉన్నామని భరోసా కల్పించి ఆదుకున్నామని తెలిపారు. సాయి నగర్ యువత సేవా కార్యక్రమాల్లో పాల్గొని ఇతరులకు ఆదర్శంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు రాజు, ఫతేపూర్ మాజీ సర్పంచ్ అమీర్, గ్రామ పెద్దలు కేజీ గంగారాం, దాతలు, యువకులు పాల్గొన్నారు.

శాంతి భద్రతలను కాపాడుదాం

- సీఐ, ఎస్ఎహెచ్‌వో



మాట్లాడుతున్న పోలీసు అధికారి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

సంస్కృతి సంప్రదాయాలకు నిలయమైన పండుగలను ప్రశాంతంగా నిర్వహించుకునే కలిసికట్టు తనం పోలీస్ కమీషనరేట్ ప్రజల సొంతమని, రానున్న వినాయక చవితి ఉత్సవాలను నిర్విఘ్నంగా జరుపుకోవడంలో ఉత్సవ కమిటీలు, యువజన సంఘాలు పోలీసులకు సహకరించాలని నిజామాబాద్ పోలీస్ కమీషనర్ కల్మేశ్వర్ సింగెనవర్ ప్రజలను కోరినట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ కె మల్లేష్, ఎస్ హెచ్ ఓ మహమ్మద్ షరీఫ్ అన్నారు. బుదవారం డిచ్ పల్లి పోలీసు స్టేషన్ లో పీస్ కమీటీ సమావేశం, అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ కె మల్లేష్, ఎస్ హెచ్ ఓ మహమ్మద్ షరీఫ్ మాట్లాడుతూ..ఈ నెల 7న వినాయక చవితి పండుగను పురస్కరించుకుని అన్ని గణేష్ మండపలకు సెక్యూరిటి ఇవ్వడానికి, పాయింట్ బుక్ ఏర్పాటుకోసం సమాచారం ఇవ్వాలని, మండలంలో శాంతి భద్రతలను కాపాడాలని, ప్రతి పండుగ వేడుకలు కలిసి మిలిసి నిర్వహించుకోవాలని సూచించారు. గ్రామాల్లో గణేష్ మండపాల లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి గణేష్ మండపాల నిర్వహకులు నియమ నిబంధనలు పాటించాలని సూచించారు. పుకార్లను నమ్మొద్దని ఏవైనా అనుమానాలు ఉంటే పోలీసులకు తెలపాలని సీఐ మల్లేష్ తెలిపారు. కార్యక్రమంలో గ్రామ అభివృధి కమిటి సభ్యులు, గణేష్ ఉత్సవాల కమిటి సభ్యులు, యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గణేష్ మండప నిర్వాహకులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

నవతెలంగాణ-ఏర్గట్ల

మండలానికి చెందిన అన్ని గ్రామాల గణేష్ మండపాల నిర్వాహకులు తప్పకుండా తమ వివరాలను టీఎస్ పోలీస్ పోర్టల్ లో పొందుపరచాలని ఏర్గట్ల ఎస్సై బి.రాము తెలిపారు. https://policeportal.tspolice.gov.in అనే వెబ్సైట్‌ను లాగిన్ అయి, అందులో తాము ఏర్పాటు చేసే గణేష్ ప్రతిమ ఎత్తు, ఏర్పాటు చేస్తున్న ప్రదేశం, నిమజ్జన తేదీ మొదలగు వివరాలను నమోదుచేసుకుని, రిజిస్ట్రేషన్ పూర్తిచేయాలని అన్నారు.దరఖాస్తు అనంతరం పోలీస్ అధికారులు ఆన్లైన్ ద్వారా అనుమతులు జారీచేస్తారని తెలిపారు. రిజిస్ట్రేషన్ చేసుకోకుంటే పూర్తి వివరాలతో వచ్చి తమను సంప్రదించాలని అన్నారు.

మిగులు సీట్లకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-మోపాల్

మండలంలోని కంజర సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఈనెల 5, 6 తేదీల్లో కళాశాల ప్రాంగణంలో స్పాట్ అడ్మిషన్ నిర్వహించబడుతుందనీ ప్రిన్సిపాల్ విజయ లలిత తెలిపారు. బుధవారం కళాశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఎంపిసీ ఇంగ్లీష్ మీడియం గ్రూప్‌లో మైనారిటీలకు-1, బిసిలకు 1, ఓ సిలకు 1 మిగులు సీట్లకు అర్హత గల విద్యార్థినులు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. తక్షణ ప్రవేశాన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆమెతోపాటు కల్పన, ప్రమీల, తదితరులు పాల్గొన్నారు.

వర్షాలకు కూలిన ఇండ్లు పరిశీలన

నవతెలంగాణ-రెంజల్

ఇటీవల కురిసిన వర్షాలకు నివాసపు మండలంలోని వీరన్న గుట్ట గ్రామంలో మూడు నివాసపు గుడిసెలు కూలిపోయినట్లు గ్రామ కార్యదర్శి రాజు పేర్కొన్నారు. ఎంపీఓ రఫీ హైమద్ అట్టి నివాసపు ఇండ్లను పరిశీలించి వెళ్లారని, రెవెన్యూ శాఖ అధికారులు సైతం వచ్చి పంచనామ చేశారని ఆయన పేర్కొన్నారు. శిథిలవస్థలో ఉన్న ఇండ్లలో నివసించేవారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సందర్భంగా వారు తెలిపారు.

పంటలు నష్టపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

- బోధన్ ఎమ్మెల్యేసుదర్శన్ రెడ్డి
- అలిసాగర్ ప్రాజెక్టు సందర్శన

నవతెలంగాణ-ఎడపల్లి

పంటలు నష్టపోకుండా నీటి పారుదల శాఖ అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని బోధన్ ఎంఎల్ఏ పి.సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం మండలంలో తానాకాలన్ రెవిన్యూ శివార్లో గల అలీసాగర్ ప్రాజెక్టును ఆయన సందర్శించి గేట్లను పరిశీలించారు. అలి సాగర్ రెండు గేట్లను ఇరిగేషన్ శాఖ అధికారులు ఎత్తివేయడంతో నీరంతా జైతపూర్ పంట పొలాల్లోకి వెళ్లడంతో రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోయారు. అంతకు ముందు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మల్కాపూర్ అమృత ధార చెరువును పరిశీలించారు. ఇక్కడి నుండి కుర్నాపల్లి నుండి ముత్తకుంట రహదారిపై బాలమ్మ వాగును పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, ఆలిసాగర్ ప్రాజెక్టు చెరువును పరిశీలించారు. ఎక్కువ ప్రాంతం వర్షపు నీరు ఉధృతంగా

ఆలీసాగర్ చెరువులోకి రావడంతో మొదట ఒక గేటు ఎత్తివేయగా నీటి ప్రవాహం జోరుగా రావడంతో రెండు గేట్లు ఎత్తివేయడం జరిగిందని ఇరిగేషన్ శాఖ అధికారులు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. అనంతరం ఎమ్మెల్యే గ్రామానికి వెళ్లి రైతులతో చర్చించారు. అక్కడ ఉన్న రైతులు, ఆలీ సాగర్ ప్రాజెక్ట్ రెండు గేట్లను ఎత్తివేయడం వల్ల నీరంతా తమ పంట పొలాల్లోకి రావడంతో నష్టపోయే అవకాశం ఉందని రైతులు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. ఎడపల్లి పులి చెరువులోకి నీరు రావడం వల్ల చెరువు కట్ట తెగిపోయే అవకాశాలు పండుగ కనిపిస్తున్నాయని ఎడపల్లి రైతులు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. పక్కనే ఉన్న వాగు నీరు చెరువు కట్టకు ఆనుకొని దిగువ ప్రాంతానికి వెళుతున్నాయని, దీనివల్ల చెరువు కట్ట తెగిపోకుండా ఎగువ ప్రాంతాల నుండి వస్తున్న వరద నీరును దిగువ ప్రాంతానికి వెళ్లేలా చెరువు పక్కన ఉన్న వాగు వద్ద వంతెనను నిర్మించాలని ఎడపల్లి రైతులు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని కోరారు, సానుకూలంగా స్పందించిన ఎడపల్లి రైతులు ఇబ్రహీంపూర్ శివారుకు పంట పొలాల వద్దకు రాకపోకలు సాగించేందుకు వాగు వద్ద వంతెన నిర్మాణానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.ఎమ్మెల్యే వెంట ఇరిగేషన్ శాఖ ఎస్ఈ బద్రి నారాయణ, డి ఈ లోక్య నాయక్, ఉర్దూ అకాడమీ రాష్ట్ర చైర్మన్ తాహెర్‌బిన్ హుందాన్, రాష్ట్ర సహకార సంఘాల అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి, ఎడపల్లి తహసిల్దార్ ధన్వాల్, ఎడపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రావు, ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షులు ఈరంటీ లింగం, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు బిల్లా రామ్మోహన్, నాయకులు ఎల్లయ్య యాదవ్, పాద భాస్కర్ రెడ్డి, జైతపూర్ సహకార సంఘం అధ్యక్షులు సత్యనారాయణ, కృష్ణారావు, శంకర్, మోహన్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు రైతులు పాల్గొన్నారు.



పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

విత్తన చట్టాలకు లోబడి విక్రయాలు చేయాలి

- జిల్లా వ్యవసాయ అధికారి వాజిద్ హుస్సేన్
- కొనాపూర్‌లో ఫర్టిలైజర్ షాపు తనిఖీ

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

వ్యాపారులు విత్తన చట్టాలకు లోబడి విక్రయాలు చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి వాజిద్ హుస్సేన్ అన్నారు. బుధవారం మండలంలోని కోనాపూర్‌లో ఫర్టిలైజర్ షాపును ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఆయా షాపుల్లో విత్తనాల, పురుగు మందుల స్టాక్ రిజిస్టర్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి వాజిద్ హుస్సేన్ మాట్లాడుతూ విత్తన వ్యాపారస్తులందరూ విత్తన చట్టాలకు లోబడే విక్రయాలు నిర్వహించాలన్నారు. కొనుగోలుదారు లందరికీ తప్పనిసరిగా రసీదులు ఇవ్వాల్సిన బాధ్యత విత్తన వ్యాపారులపై ఉంటుందని సూచించారు. రైతులు విత్తనాలను, పురుగు మందులను కొనుగోలు చేసినప్పుడు తప్పకుండా రసీదు ఇవ్వడంతో పాటు రైతు వారీగా రిజిస్టర్ లో పేర్లు నమోదు చేయాలని ఫర్టిలైజర్ షాపు యజమానికి సూచించారు. దుకాణాల్లో గడువు ముగిసిన విత్తనాలు, పురుగు మందులు అమ్మితే చట్టపరంగా వారిపైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి రమ్య శ్రీ, కొన సముందర్ వ్యవసాయ విస్తీర్ణ అధికారి సాయిరాం పాల్గొన్నారు.



రిజిస్టర్లు పరిశీలిస్తున్న వ్యవసాయాధికారి

ఈరవత్రి రాందాస్ సేవలు మరువలేనివి

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణ కేంద్రంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీకి చెందిన ఈరవత్రి రాందాస్ విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ఇటీవల అకాల మరణం చెందగా పూర్వ విద్యార్థులు తమ గురుదేవులకు కన్నీటి వీడ్కోలు పలికారు. బుధవారం ఎమ్మార్ గార్డెన్ పెర్కిట్‌లో సంస్మరణ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐదు దశాబ్దాల క్రితం తమతో పాటు పనిచేసిన సమకాలీకులు, కొలీగ్స్ చక్రధర స్వామి, లక్ష్మారెడ్డి, మల్లారెడ్డి, ఈనాడు నర్సయ్య, వెంకట్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ లావణ్య అయ్యప్ప శ్రీనివాస్, ఎల్‌కే హాస్పిటల్ అధినేత డాక్టర్ అశోక్ కుమారుడు ఈరవత్రి రాజశేఖర్ ఆత్మీయ మిత్రులు శేఖర్, లక్ష్మణ్, రాజేశ్వర్, జింధం నరహరి, భారతి, బాల్ రాజ్ పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి పుష్పాంజలి, శ్రద్ధాంజలి ఘటిస్తూ... అక్షర భాష్పాంజలి కరపత్రాన్ని ఆవిష్కరించిన ఘన నివాళులర్పించారు. రాందాస్ ఆత్మీయ మిత్రులు సీనియర్ గురుదేవులు చక్రధర స్వామి మాట్లాడుతూ.. విద్యా రంగంలో ఈరవత్రి రామదాసు సేవలు అనిర్వచనీయమని, ఎందరెందరో విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి సమాజాన్ని, దేశాన్ని కొన్ని కోట్ల క్షణాలు కాపాడే ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దారన్నారు. ఆయన కుమారుడు సిఏ రాజశేఖర్ మాట్లాడుతూ అతి నిరుపేద కుటుంబం నుంచి అంచలంచెలుగా ఎదిగి మమ్మల్ని ఈ స్థాయికి తెచ్చిన మా నాన్న మా ఈరవత్రి వంశానికే రోల్ మోడల్ అన్నారు. విద్యార్థులకు కఠిన అంశాలు సులభతరం చేయడానికి మా నాన్న కెమిస్ట్రీ మేడ్ ఈజీ, దిలీప్స్ మ్యాథమెటిక్స్ బుక్లెట్, భౌతిక రసాయనిక ప్రక్రియలు - కారణాలు, తనకు గుర్తుకొచ్చినప్పుడల్లా చిన్న చిన్న బుక్కులలో కొటేషన్స్ నీతి వాక్యాలు రాసేవారు, బీసీల విభజన గురించి ప్రత్యేక వ్యాసం రాసి అందరి మన్ననలు పొందారని అన్నారు. ఉపాధ్యాయ సంఘం పీఆర్‌టియు సంఘ ఆవిర్భావంలో పాల్గొని, తెలంగాణ ఉద్యమ నేతగా వాసికెక్కి, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందారన్నారు. సమన్వయకర్తలుగా జింధం నరహరి, భారతి వ్యవహరించి విషాదకరమైన పాటలు పాడి బరువెక్కిన గుండెలతో వారికి కన్నీటి వీడ్కోలు పలికించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆశన్న గారి రాజేశ్వర్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ పండిత్ వినీత పవన్ తదితరులు పాల్గొని ఘన నివాళులర్పించారు.



నివాళ్లు అర్పిస్తున్న పలువురు

అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

- మండల పంచాయతీ అధికారి సదాశివ్

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

అంగన్వాడీ కేంద్రాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని మండల పంచాయతీ అధికారి సదాశివ్ అన్నారు. బుధవారం మండలంలోని ఉప్లూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో 'పోషణ అభియాన్' 'పోషణ మాసం' సందర్భంగా విహెచ్ఎస్ఎన్‌డి కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామంలోని అంగన్వాడి కేంద్రాల చిన్నారులు, తల్లులను ఆహ్వానించి పిల్లల బరువులు తీశారు. సామ్, మామ్ లో ఉన్న చిన్నారులను గుర్తించి సామ్ మామ్ పిల్లలు బరువు పెరగడానికి తగు సూచనలు చేశారు. ఆకుకూరలు, కూరగాయలు, బెల్లం, క్యారెట్లు, ఆలుగడ్డలు పిల్లలకు అన్ని రకాలతో కూడిన పోషకాహారాన్ని ఆహారంగా పెట్టాలని, అప్పుడే పిల్లలు ఆరోగ్యంగా పెరగడానికి అవకాశం ఉంటుందని తల్లులకు వివరించారు. ఈ సందర్భంగా పంచాయతీ ప్రత్యేక అధికారి, మండల పంచాయతీ అధికారి సదాశివ్ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల ద్వారా క్రమం తప్పకుండా చిన్న పిల్లలకు పాలు, గుడ్లు, ఆకుకూరలతో కూడిన పౌష్టికాహారాన్ని అందించడం జరుగుతుందన్నారు. గర్భిణులు కూడా అంగన్వాడి కేంద్రాలకు వచ్చిపౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. నలుగురితో కలిసి మంచి విషయాలను మాట్లాడుకుంటే పుట్టబోయే బిడ్డలు కూడా ఆరోగ్యవంతులుగా పుడతారని పేర్కొన్నారు. చిన్నపిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు పంపితే ఆటలు, ఆట బొమ్మలతో, పాటలతో కూడిన విజ్ఞానాన్ని అంగన్వాడీ టీచర్లు అందిస్తారన్నారు. అనంతరం బాలామృతం, కోడిగుడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరేందర్, అంగన్వాడి టీచర్లు పద్మ, సరిత, శోభ, ఏఎన్ఎం అరుణకుమారి, ఆయాలు లక్ష్మి కౌసల్య, శారద, ఆశా కార్యకర్తలు శాంతా, తిరుమల, శారద, వినీల, చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మండల పంచాయతీ అధికారి

జనరల్ ఆసుపత్రులో టెండర్ వాయిదా

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (జీజీహెచ్) టెండర్ సైతం వాయిదా పడింది. బుధవారం టెండర్ దారులను పిలిపించినప్పటికీ అందరిలో ఒకే విధమైన అర్హతలతో కూడిన టెండర్ దారులు పోటీలో ఉన్నారు. దీంతో అధికారులు తర్జనభర్జనలతో టెండర్‌ను ఫైనల్ చేయలేకపోయారు. పున:పరిశీలన చేసి తుది నిర్ణయం చేసిన తరువాత టెండర్ దారులకు తెలియజేస్తామని అధికారులు తెలిపారు.

పుస్తెల తాడు అపహరణ

నవతెలంగాణ-ఏర్గట్ల

కమ్మర్‌పల్లి మండలం ఉప్లూర్ గ్రామానికి చెందిన మహిళ మెడలో నుండి పుస్తెల తాడును బుధవారం అపహరించారు. ఎస్సై బి.రాము తెలిపిన వివరాల ప్రకారం ఉప్లూర్ గ్రామానికి చెందిన మహిళ పద్మబాయి ఆమె భర్త యెనుగందుల జనార్దన్‌తో కలిసి ద్విచక్ర వాహనంపై వెళుతున్నారు. హెల్మెట్ ధరించిన గుర్తుతెలియని వ్యక్తి వారిని వెంబడించాడు. ఏర్గట్ల చర్చ్ సమీపానికి రాగానే పాలెం గ్రామానికి ఎలా వెళ్ళాలి.. అని మాటల్లో పెట్టి మహిళ మెడలో నుండి 18 మాసాల బంగారు పుస్తెల తాడును దొంగిలించి పారిపోయాడు. మహిళ భర్త జనార్దన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు ప్రారంభించామని తెలిపారు. మండల ప్రజలు అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్త వహించాలని అన్నారు.

పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలి : ఎస్ఐ

నవతెలంగాణ-ముప్కాల్

గ్రామాల్లో ప్రతి పండుగనూ ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా జరుపుకోవాలని ముప్కాల్ ఎస్ఐ వి.రజినీకాంత్ బుధవారం రోజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 7నుండి గణేష్ ఉత్సవాలను పురస్కరించుకుని గణేష్ మండపాల వద్ద నిర్వాహకులు నిబంధనలు పాటించాలని పేర్కొన్నారు. ఎటువంటి అవాంతరాలు కల్గిన స్థానిక పోలీసులకు వెంటనే సమాచారం అందించాలని తెలిపారు. మండపాల నిర్వాహకులు ఒకరినొకరు పూర్తిగా సహకరించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

రుణమాఫీ కాని రైతులు అపోహలకు పోవద్దు

నవతెలంగాణ-ముప్కాల్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుంచి త్వరలో రూ.2 లక్షల రుణమాఫీ విషయంలో 'గైడ్ లైన్స్' పూర్తి స్థాయిలో విధివిధానాలు రూపొందించిన ఆదేశాలు జారీ అయ్యే అవకాశం ఉందని మండల వ్యవసాయాధికారి సాయికృష్ణ బుధవారం ఒక ప్రకటనలో రైతులకు సూచించారు. అందుకుగాను రూ.2 లక్షల పైబడి రుణం పొందిన రైతులు ప్రస్తుతం ఎలాంటి అపోహలకు పోవద్దని పేర్కొన్నారు. రూ.2 లక్షలకు పైబడి ఉన్న రైతులు బ్యాంకుల్లో డబ్బులు చెల్లింపులకు పోకుండా ప్రభుత్వం నుంచి వచ్చే ఆదేశాల మేరకు నడవాలని కోరారు. ఈ విషయాన్ని మండలంలోని రైతులు గ్రహించాలని విజ్ఞప్తి చేశారు.

బాధితులకు నిత్యావసర వస్తువులు అందజేత

నవతెలంగాణ - మాక్లూర్

మండలంలోని చిక్లి గ్రామంలో భారీ వర్షాల వల్ల ర్యాపని గంగారాం ఇళ్లు కూలిపోయినందున నిత్యావసర సరుకులు అందజేశారు. నెలకు సరిపడ నిత్యావసర వస్తువులను కొంపల్లి సాయికుమార్ గౌడ్ వారి కుటుంబ సభ్యులకు బుధవారం అందజేశారు.

వర్షాలకు నష్టపోయిన ప్రజలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలి

- బహుజన లెఫ్ట్ పార్టీ

నవతెలంగాణ-కంఠేశ్వర్

రాష్ట్రవ్యాప్తంగా కుండపోతగా కురుస్తున్న భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలకు, దెబ్బతిన్న ఇండ్లకు తక్షణమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యుద్ధ ప్రాతిపదికన ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. బుధవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని బిఎల్‌పి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. ఇటీవల కాలంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలకు, ఇండ్లకు నష్టపోయిన ఇతర ప్రజల ఆస్తులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే ఆర్థిక సహాయం అందించాలని కోరారు. వర్షాలకు దెబ్బతిన్న రోడ్లు, వంతెనలు, తెగిపోయిన చెరువులు, కుంటల మరమత్తులను వెంటనే చేపట్టాలని కోరారు. జిల్లావ్యాప్తంగా భారీ వర్షాలకు ఉపాధి అవకాశాలు కోల్పోయిన రోజు వారి వ్యవసాయ కార్మికులు, భవన నిర్మాణ కార్మికులకు ఆటో తదితర కార్మికులకు ఐదువేల రూపాయలు, 50 కిలోల బియ్యం పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నగర కమిటి నాయకులు చంద్రా గౌడ్, శాంతా బాయి, రమ్య పాల్గొన్నారు.

డెంగ్యూ హెూమియో మందులు పంపిణీ

నవతెలంగాణ-కామారెడ్డి



జిల్లా కేంద్రంలోని ఎల్ఐసి బ్రాంచ్‌లో 68వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఇన్సూరెన్స్ వారోత్సవాల సందర్భంగా జిల్లా కేంద్రంలోని శ్రీ రాఘవేంద్ర హెూమియో క్లినిక్ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత డెంగ్యూ హెూమియో మందుల క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపులో డెంగ్యూ మందులతపాటు బీపీ, షుగర్ తదితర వ్యాధులకు ఉచితంగా మందులను అందజేశారు. కార్యక్రమంలో శ్రీ రాఘవేంద్ర హెూమియో క్లినిక్ ఎంచి డాక్టర్ పి హరీష్ గౌడ్, అసిస్టెంట్ శిరీష, ల్యాబ్ టెక్నీషియన్ వినయ్, ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ కృష్ణ, ఏబీఎన్ చౌహన్, జనార్ధన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పంటల పరిశీలన

నవతెలంగాణ-సిరికొండ



మూడు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలను ఏ డి ఏ ప్రదీప్ కుమార్ ఎంఏఓ నర్సయ్య బుధవారం పరిశీలించారు. చీమనపల్లి గ్రామంలో వర్షాల కారణంగా సుమారు 350 ఎకరాలు పంట నష్టం అయి ఉండవచ్చని అధికారులు ప్రాథమిక నివేదిక అందించారు.

ఆరోగ్యం విషయంలో నిర్లక్ష్యం చేయొద్దు



వివరాలు అడిగి తెలుసుకుంటున్న పలువురు

నవతెలంగాణ-భిక్కనూర్

మండల ప్రజలు ఆరోగ్యం విషయంలో నిర్లక్ష్యం చేయవద్దని మెడికల్ అధికారి యేమిమా తెలిపారు. బుధవారం మండలంలోని ప్రతి గ్రామంలో ప్రతి ఇంటికి సూపర్‌వైజర్‌లు, ఆశా వర్కర్లు తిరుగుతూ జ్వరం సర్వే నిర్వహించారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారు నిర్లక్ష్యం చేయకుండా ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య పరీక్షలు చేసుకోవాలని సూచించారు. అలాగే ప్రతినెల మొదటి బుధవారం నిర్వహించే న్యూట్రిషన్ డే సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రాలలో చిన్నారుల బరువు, ఎత్తు వివరాలు సేకరించారు. పౌష్టికాహారం లోపం ఉన్న చిన్నారులను గుర్తించి మెరుగైన ఆహారం అందించాలని అంగన్‌వాడీ టీచర్లకు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈఓ వెంకటరమణ, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, తదితరులు ఉన్నారు.

తాగునీటి వసతి కల్పించిన అధికారులు

నవతెలంగాణ-బిచ్కుంద



బిచ్కుంద మండల కేంద్రంలోని నాలుగు ఐదు వార్డుల్లోని ప్రజలు తీవ్ర నీటి ఎద్దడి ఏర్పడడంతో ఖాళీ బిందెలతో మహిళలు గ్రామపంచాయతీ ముందు ధర్నా మంగళవారం చేశారు. బుధవారం వెంటనే స్పందించిన గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్ తన సిబ్బందితో కలిసి తాగునీటి ట్యాంకుల ద్వారా వార్డు ప్రజలకు నీటి సరఫరా చేశారు. 4,5 వార్డులలో నివసిస్తున్న ప్రజలకు అన్నదమ్ముల చెరువు వద్ద గల మోటర్ ద్వారా గతంలో నీటి సరఫరా జరిగేది గత కొన్ని రోజులుగా నీటి సరఫరా నిలిచిపోవడంతో శాశ్వత పరిష్కార దిశగా 300 మీటర్ల సింగల్ ఫేస్‌వైర్ లైన్ వేసి మోటర్ ద్వారా తాగునీటిని అందించారు. 13, 14 వార్డుల్లో నిలువ ఉన్న నీటిని తొలగించి మురికి కాలువలు శుభ్రం చేయించి దోమల నివారణ మందును పిచికారి చేయించారు. వార్డులలో పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించారు.

ప్రశాంతంగా పండుగలు జరుపుకోవాలని

- సీఐ సంపత్ కుమార్



మాట్లాడుతున్న పోలీసులు

నవతెలంగాణ-భిక్కనూర్

మండల ప్రజలు ప్రశాంతంగా వినాయక చవితి ఉత్సవాలను జరుపుకోవాలని సీఐ సంపత్ కుమార్ సూచించారు. బుధవారం పట్టణ కేంద్రంలోని పద్మశాలి ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన శాంతి కమిటీ సమావేశంలో మాట్లాడుతూ ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు లేకుండా వినాయక మండపాలను ఏర్పాటు చేయాలని, నిమజ్జన సమయంలో అందరూ కలిసి ఎలాంటి అల్లర్లకు పాల్పడకుండా నిమజ్జనం చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై సాయికుమార్, విద్యుత్ ఏఈ శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది, వినాయక మండపాల నిర్వహకులు, తదితరులు పాల్గొన్నారు.

కాకతీయ నగర్‌లో పర్యటించిన జిల్లా అడిషనల్ కలెక్టర్

- మున్సిపల్ చైర్‌పర్సన్



పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి పట్టణ 14వ వార్డు, కాకతీయ నగర్‌లో ఆదివారం కురిసిన భారీ వర్షాలకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల గోడ కూలిపోవడంతో కాలనీవాసుల ఇంట్లో భారీగా వరద నీళ్లు వెళ్లడం వల్ల భారీ నష్టం జరిగినందున, ఆ విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్ పర్సన్ జిల్లా అడిషనల్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించి. ఆదివారం జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి లు కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ మా వంతు ప్రభుత్వ సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో, మున్సిపల్ కమిషనర్ సుజాత,పట్టణ కౌన్సిలర్లు, తయబా సుల్తానా సలీం, చాట్ల వంశీకృష్ణ, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

బయట ఫుడ్ తినవద్దు

- సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలి
- జిల్లా వైద్యాధికారి రాజశ్రీ

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి



మాట్లాడుతున్న జిల్లా వైద్యాధికారి రాజశ్రీ

పానీ పూరీలు, బయట ఫుడ్డు తినవద్దని జిల్లా వైద్యాధికారి రాజశ్రీ అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం జిల్లా వైద్యాధికారి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అటెండెన్స్ రిజిస్టర్, రికార్డ్స్ ను తనిఖీ చేసి సీజనల్ వ్యాధుల పైన ప్రజలకు అవగాహన కల్పించాలని వైద్య సిబ్బందికి సూచించారు. నార్మల్ డెలివరీల పైన ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో 23 డెంగ్యూ కేసులు నమోదు అయ్యాయని అన్నారు. మండలంలో కొల్లి ప్యాక్, మునిపల్లిలో డెంగ్యూ కేసులు నమోదు అయినట్టు తెలిపారు. సీజనల్ వ్యాధులు వాటర్‌తో ఫుడ్ తో డయేరియా వస్తుందని అవగాహన కల్పించాలని వైద్య సిబ్బందికి సూచించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. వైద్య సిబ్బంది రోగులకు అందుబాటులో ఉండాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచాలని, మందుల కొరత ఉన్నట్లయితే సమాచారం అందించాలని సూచించారు. డెంగ్యూ మలేరియా జ్వరాలు వ్యాపించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైనచోట రోగులకు డెంగు మలేరియా పరీక్షలు జరిపించాలని సూచించారు. మండలంలో అన్ని గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి జ్వర పరీక్షలు జరపాలని రోగుల వివరాలు సేకరించాలని అన్నారు. అవసరమైన చోట వైద్య శిబిరాలు నిర్వహించాలని తెలియజేశారు. ఆమె వెంట డిప్యూటీ డీఎంహెచ్వో రమేష్, మండల వైద్యాధికారి, సూపర్వైజర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థి రక్షిత మృతిపై విచారణ జరిపించాలి

- పీడీఎస్‌యూ వినతి

నవతెలంగాణ-బోధన్



వినతి పత్రం అందజేస్తున్న పీడీఎస్‌యూ నాయకులు

రుద్రూర్ మండలంలోని అక్బర్‌నగర్ వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలలో మృతి చెందిన విద్యార్థిని రక్షిత మృతిపై నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలని కోరుతూ బుధవారం పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో బోధన్ ఆర్డీవో కార్యాలయంలో కార్యాలయాధికారికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యూ జిల్లా అధ్యక్షులు గౌతమ్ కుమార్ మాట్లాడుతూ వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థి రక్షిత గత నెల 31న హాస్టల్ బాత్రూంలో ఉరికి వేలాడుతూ మృతదేహం ఉందని, కళాశాల ప్రిన్సిపల్ వారి తల్లిదండ్రులు వచ్చేవరకు ఆగాకుండా మృతదేహాన్ని బోధన్ ఆసుపత్రికి తరలించారని అన్నారు. అలాగే విద్యార్థి చనిపోయే ముందు హాస్టల్లో సీసీ కెమెరాలు పనిచేయడం లేదని టెక్నికల్ కారణాల వల్ల అది డిలీట్ అయిందని కారణాలు చెప్పడం పలు అనుమానాలకు దారితీసిందని, విద్యార్థులకు పాఠాలు చెప్పే అనేకమంది మహిళా లెక్చరర్స్ ఉండగా పురుషులనే ఎందుకు వార్డెన్‌గా నియమించారని నిలదీశారు. కళాశాలలో ఏం జరిగిందో బయట చెప్పకుండా మొదటి సంవత్సరం విద్యార్థులను అదే రోజు ఇంటికి పంపించడం మరిన్ని అనుమానాలకు దారితీసిందని తెలిపారు. విద్యార్థి మృతి పై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, విద్యార్థి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సోమవారం నాడు ఘటన వివరాలను తెలుసుకోవడానికి వెళ్లిన విద్యార్థి సంఘ నాయకుల పై కేసులు నమోదు చేయడం సరికాదని వెంటనే కేసులు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నడిపింటి కార్తీక్, పీవైల్ నాయకులు సుధాకర్, నాయకులు రాహుల్, అనిల్, ఆకాష్, లక్ష్మణ్, ఓంకార్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గణేష్ నవరాత్రి ఉత్సవాలు

శాంతియుతంగా నిర్వహించాలి

- బోధన్ ఏసిపి శ్రీనివాస్

నవతెలంగాణ-ఎడపల్లి



మాట్లాడుతున్న పోలీసులు

గణేష్ నవరాత్రి ఉత్సవాలతో పాటు, ఇదే నెలలో మిలాద్ నబిపండుగను శాంతి యువతంగా జరుపుకోవాలని ఏసిపి శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలోని విఆర్ఆర్ ఫంక్షన్ హాల్లో బుధవారం ఏర్పాటుచేసిన శాంతి కమిటీ సమావేశానికి ఏసిపి శ్రీనివాస్ తో పాటు బోధన్ రూరల్ సిఐ నరేష్ కుమార్ హాజరై మాట్లాడారు. గణేష్ మండపాల నిర్వాహకులు మండలపాల ఏర్పాటుతోపాటు, గణేష్ విగ్రహం ఎత్తు, వెడల్పు పొడవును ఆన్లైన్లో పోలీస్ శాఖ అధికారులకు పంపించాలన్నారు. కనీసం 10 ఫీట్ల కన్నా ఎత్తుగా ఉన్న వినాయకుల నిమజ్జనం రోజున మండపాల నిర్వాహకులు ఏ ప్రాంతంలో, ఏ చెరువులో నిమజ్జనం చేస్తారో ముందుగానే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని ఆయన అన్నారు. గణపతి విగ్రహం ప్రతిష్టించిన రోజునుండి నిమజ్జనం చేసే రోజు వరకు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు, మండపాల్లో కనీసంఇద్దరైనా తప్పనిసరిగా ఉండాలన్నారు. వర్షాలు కురుస్తున్నందున తడి స్థలంలో గణపతి విగ్రహాలను ఏర్పాటు చేయకుండా ఎత్తయిన ప్రదేశంలో గణపతి విగ్రహాలను ప్రతిష్ఠించి భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలను నిర్వహించుకోవాలని ఆయన మండపాల నిర్వహకులు, యువకులను కోరారు. ప్రతి శాఖ అధికారుల నుండి అనుమతి పొందాలన్నారు, మండపాల్లో నాణ్యమైన విద్యుత్ వైర్లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల ముగింపు, నిమజ్జనం రోజున గణేష్ శోభాయాత్రారూట్ మ్యాప్‌లను స్థానిక పోలీస్ అధికారులకు అందజేయాలన్నారు. నిమజ్జనం శాంతియుతంగా జరుపుకొని పోలీస్ శాఖ అధికారులకు సహకరించాలని ఆయన కోరారు. గణేష్ మండపాల వద్ద డీజే అనుమతులు లేవన్నారు. సమావేశంలో బోధన్ భోధన్ రూరల్ సీఐ నరేష్ కుమార్, ఎస్సై వంశీకృష్ణారెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-నార్నూర్

మండలంలోని ఖంపూర్ గ్రామానికి చెందిన కాళ్లే ప్రభాకర్ రోజుల క్రితం మృతి చెందాడు. మృతునికి భార్యతో పాటు నలుగురు కుమార్తెలున్నారు. కుటుంబ పరిస్థితిని చూసి ఏజీఎం పంద్రం శంకర్ బుధవారం కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10 వేల ఆర్థిక సాయం అందించారు. ఆర్థిక సాయం అందించిన వారిలో ఉట్నూర్ డివిజన్ తుడుందెబ్బ అధ్యక్షులు కనక ప్రభాకర్, నాయకులు గోడం ధర్మారావ్ పటేల్, సలాం కేశవ్ రావ్, జుగ్నక్ మాణికరావ్, పంచాయతీ కార్యదర్శి కొడప కాశీరామ్, తోడసం విజయ్ కుమార్, గ్రామస్తులున్నారు.

విద్యార్థులకు క్విజ్ పోటీలు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పట్టణంలోని ప్రభుత్వ ఆర్ట్స్ కామర్స్ డిగ్రీ కళాశాలలో ఆర్బీఐని స్థాపించి 90 సంవత్సరాలు పూర్తైన సందర్భాన్ని పురస్కరించుకొని కళాశాలకు విద్యార్థులకు క్విజ్ పోటీలను నిర్వహిస్తున్నట్లు బ్యాంకు మేనేజర్ ఉత్పల్ కుమార్ ధామ్ తెలిపారు. బుధవారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అతిక్ బేగంతో కలిసి పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం క్విజ్ పోటీలకు సంబంధించిన వివరాలను తెలియజేశారు. ఈ క్విజ్ పోటీల్లో విద్యార్థులందరూ పాల్గొనేలా చూస్తామని ఆర్బీఐ 90 వసంతాలు పూర్తి చేసిన సందర్భంలో దాని ప్రాముఖ్యత వివరిస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ గణపతి రఘు, సిబ్బంది పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్‌ను పరామర్శించిన జోగు రామన్న

నవతెలంగాణ-ఆదిలాబాద్‌రూరల్

మండలంలోని లోకారి మాజీ సర్పంచ్ పెందూర్ కల్పన లక్ష్మణ్ నాన్న పెందుర్ బొజ్జు మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి జోగు రామన్న కుటుంబాన్ని బుధవారం పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. అలాగే సిరికొండ గ్రామంలో మర్సకోల అంబు మృతదేహనికి శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ గంద్రత్ రమేష్, మాజీ మార్కెట్ చైర్మన్ కుమ్ర రాజు, కనక రమణ, బుచ్చన్న ఉన్నారు.

గర్భిణీ, బాలింతలు పొషకాహారం తీసుకోవాలి

- సూపర్ వైజర్ రేణుక

నవతెలంగాణ-పిట్లం/మద్నూర్

గర్భిణీలు, బాలింతలు పోషకాహారం తీసుకోవాలని ఐసిడిఎస్ క్లస్టర్ సూపర్‌వైజర్ రేణుక అన్నారు. బుధవారం మండలంలోని అన్నారం గ్రామ అంగన్వాడీ పాఠశాలలో పోషకాహార వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కేంద్రంలోని చిన్నారులకు పోషకాహారం అందేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చిన్నారులకు నెల నెల క్రమం తప్పకుండా బరువులు తీసి, బరువు తగ్గిన శ్యామ్ మామ్ చిన్నారులకు బాలామృతం, బాలామృతం ప్లస్ అందజేయాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ అనురాధ, గర్భిణీ, బాలింతలు, పాల్గొన్నారు.

మద్నూర్ : ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని ఉమ్మడి మండలంలోని మద్నూర్, డోంగ్లి మండలాల పరిధిలోగల అంగన్వాడీ సెంటర్లలో పోషణ మాసం కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. బుధవారం మండలంలోని మేనూర్ ఫస్ట్ సెంటర్‌లో పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా తల్లులకు, కిషోరి బాలికలు, గర్భిణీ బాలింతలు, అవగాహన కల్పించారు. పోషణ కార్యక్రమాన్ని సూపర్వైజర్ దేవకరణ సెంటర్‌ను సందర్శించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ నిర్మల సెంటర్ పరిధిలోని గర్భిణీలు, బాలింతలు, కిషోర బాలికలు సెంటర్ ఆయా తదితరులు పాల్గొన్నారు.

వడ్తల్‌కు నిలిచిన రాకపోకలు

- వంతెనపై పొంగిపొర్లుతున్న వరద నీరు

నవతెలంగాణ-ముధోల్

ఎడతెరిపిలేని భారీ వర్షాలతో మండలంలోని వడ్తల్ వంతెనపై నుండి వరద నీరు ఉధృతంగా ప్రవహించడంతో రాకపోకలు బుధవారం తెల్లవారు జాము నుండి నిలిచిపోయాయి. దీంతో గ్రామస్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అత్యవసర పనులపై బయటకు వెళ్లేవారికి ఇబ్బందులు తప్పడం లేదు. అలాగే బోరేగాంలో లెవెల్ వంతెన బ్రిడ్జిపై నుండి వరద నీరు ప్రవహిస్తుంది. దీంతో రాకపోకలకు కొంతసేపు అంతరాయం కలిగింది. ఈవిషయం తెలుసుకున్న తహసీల్దార్ శ్రీకాంత్, ఆర్ఐ నారాయణ పటేల్, ఎస్ఐ సాయికిరణ్ సిబ్బందితో కలిసి వరద ఉధృతిని పరిశీలించారు. పలు వివరాలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. వర్షపు నీరు ఉధృతి కొనసాగుతుండడంతో వడ్తల్ వంతెనపై నుండి రాకపోకలు చేయొద్దని ఎస్ఐ సూచించారు. పోలీసులు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని, ఆందోళన పడాల్సిన అవసరం లేదన్నారు.

తొలగించిన ఉపాధ్యాయులను తీసుకోవాలి

- అదనపు కలెక్టర్, డీసీఓకు వినతి
- ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని విన్నపం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో పార్ట్ టైం ఉపాధ్యాయులకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా తొలగించిన ఉపాధ్యాయులను తిరిగి విధుల్లో తీసుకోవాలని గురుకుల ఉపాధ్యాయులు డిమాండ్ చేశారు. ఈ విషయమై బుధవారం జిల్లా అదనపు కలెక్టర్ శ్యామలదేవి, డీసీఓ లలితకు వేర్వేరుగా కలిసి వినతిపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా గురుకుల ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఉపాధ్యాయులను తొలగించడం ద్వారా అనేక మంది జీవనోపాధిని కోల్పోయి కుటుంబాలు రోడ్డున పడ్డాయన్నారు. కనీసం విద్య సంవత్సరం మొదటిలో అయిన సూచన చేయకుండా విద్య సంవత్సరం మధ్యలో తీసుకున్న ఈ నిర్ణయంతో తమ బ్రతుకులు బజారున పడేసినట్లయిందని అన్నారు. ఈ నిర్ణయం తక్షణం విరమించుకోవాలని, తర్వాత వెంటనే అమలు చేసే ప్రక్రియలో తమకు ప్రథమ స్థానం కల్పించి ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో బోథ్, ఇచ్చోడ, ఆదిలాబాద్ గురుకుల ఉపాధ్యాయులు కామేశ్వరి, కిరణ్, సంతోష్ వర్మ, సంధ్య, రామస్వామి, శారద పాల్గొన్నారు.

నిందితున్ని కఠినంగా శిక్షించాలి

నవతెలంగాణ-నార్నూర్

ఆదివాసీ మహిళపై దాడి చేసిన నిందితుని కఠినంగా శిక్షించాలని తుడుం దెబ్బ డివిజన్ అధ్యక్షుడు కనక ప్రభాకర్, జిల్లా ఉపాధ్యక్షుడు మెస్రం మాణిక్ రావ్ డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని కుమురం భీం విగ్రహం వద్ద ఆదివాసీ నాయకులతో కలిసి మీడియాతో మాట్లాడారు. జైనూర్ మండలంలోని దేవుగుడా గ్రామానికి చెందిన ఆదివాసీ గొండ్ తెగకు చెందిన మహిళపై జరిగిన దాడినీ వ్యతిరేకిస్తూ బాధిత మహిళకు న్యాయం చేయాలన్నారు. నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు మడావి సాగర్, ఆడా శ్రీరాం, పెందూర్ దాదిరావ్, పెందూర్ దీపక్, మెస్రం మోతీరాం, సుర్పం నాగోరావ్, పెందూర్ సంతోష్ ఉన్నారు.

ఎల్లిగడ్డ కిలో 400

నవతెలంగాణ-ఇంద్రవెల్లి

నిత్యావసర వస్తువులు వినియోగదారులకు చుక్కలు చూపిస్తున్నాయి. వారం రోజుల కింద కిలో రూ.200 పలికిన ఎల్లిగడ్డలు ఇప్పుడేమో కిలో రూ.400కు చేరుకుంది. దీంతో సామాన్య, మధ్యతరగతి ప్రజలు ఎల్లిగడ్డలు కొనుగోలు చేయాలంటే తల పట్టుకుంటున్నారు. బుధవారం మండలంలోని ముత్నూర్ వారాంతపు సంతలో కిలో ఎల్లిగడ్డ ధర అమాంతంగా పెరిగి రూ.400లు పలకడంతో కొనుగోలుదారులు భిక్కు బిక్కు మంటున్నారు. నేనేమీ తక్కువ కాదంటూ..దాని సరసన ఉల్లిగడ్డ సైతం కిలో రూ.80కు చేరింది. దీంతో కిలో తీసుకునే వాళ్ళు పావు కిలోతో సరి పెడుతున్నారు. ప్రతి రోజు వంటల్లో ఉల్లి, ఎల్లి లేనిదే కుదరని పని. దీన్ని ధరలు ఆకస్మాత్తుగా చుక్కలు చూపిస్తుండడంతో కొనుగోలుదారులు లబోదిబోమంటున్నారు.

పోషక ఆహార లోపాలు లేకుండా చూడాలి

నవతెలంగాణ-నార్నూర్

చిన్నారుల్లో పోషక ఆహార లోపాలు లేకుండా చూడాలని అంగన్‌వాడీ కేంద్రంలో అందిస్తున్న పౌష్టికాహారాన్ని అందించాలని హెల్త్ సుపర్‌వైజర్ సతవ్వ చిన్నారుల తల్లి దండ్రులకు సూచించారు. వైద్యసిబ్బందితో కలిసి బుధవారం తాడిహత్నూర్ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం-2లో చిన్నారులకు కొలతలు బరువు చూసి సామ్ మామ్ పిల్లలకు గుర్తించారు. పిల్లల ఎదుగుదల కోసం కావాల్సిన పౌష్టికాహార లోపాలను వివరించారు. గర్భిణీ బాలింతలు, చిన్నారులకు అంగన్‌వాడీ కేంద్రంలో అమలవుతున్న కార్యక్రమాలు, పౌష్టిక ఆహారంపై అవగాహన కల్పించారు. పిల్లల ఎదుగుదలకు పౌష్టికాహారం ముఖ్యమని వివరించారు. అదేవిధంగా మండలంలోని మహాగావ్ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో హెల్త్ సూపర్‌వైజర్ చౌహన్ చరణ్ దాస్, చిన్నారులకు కొలతలు బరువు చేసి సామ్ మామ్ పిల్లలను గుర్తించారు. ఇందులో వైద్య సిబ్బంది సింధు, అంగన్‌వాడీ టీచర్‌లు జాదవ్ పంచుబాయి, రాథోడ్ చంచేల, ఆశాలు సంగీత, అనిత, శ్రీలత, జాదవ్ జీజా, ఆయా చౌహన్ బేబీ ఉన్నారు.

దుబ్బగూడ యువకుల శ్రమదానం

నవతెలంగాణ-ఇంద్రవెల్లి

మండలంలోని దుబ్బగూడకు వెళ్లే రహదారి పూర్తిగా ధ్వంసమవ్వడంతో యువకులు శ్రమదానం చేసి బాగు చేసుకున్నారు. ప్రధాన రహదారి నుండి దుబ్బగూడ గ్రామం కిలో మీటరున్నర దూరంలో ఉంది. ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల లో లెవెల్ కల్వర్టు పూర్తిగా మట్టితో మూసుకుపోయింది. దీంతో మట్టి రోడ్డుపై మరింత గుంతలు ఏర్పడటంతో యూత్ సభ్యులు చంద్రకాంత్, యాదవ్ రావ్, జంగు, ఆడ శేఖర్‌తో పాటు మరో పదిమంది యువకులు శ్రమదానం చేసి మూసుకుపోయిన కల్వర్టును పునరుద్ధరించారు. వీరిని పలువురు అభినందించారు.

గాజాలో 24గంటల్లో 42మంది మృతి

- మొదటి దశ పోలియో డ్రైవ్ పూర్తి
- కాల్పుల విరమణపై అమెరికా నిజాయితీగా వ్యవహరించాలన్న హమాస్



గాజా : గాజాలో ఇజ్రాయిల్ కొనసాగిస్తున్న దాడుల్లో గత 24గంటల్లో 42మంది పాలస్తీనియన్లు మరణించారు. 107మంది గాయపడ్డారు. బురెజి, మఘజి శరణార్ధ శిబిరాల్లో పెద్ద ఎత్తున పేలుళ్ళు వినిపిస్తుండగానే డేర్ ఎల్ బాలాహ్ నగరంలో పాలస్తీనా చిన్నారులకు పోలియో వ్యాక్సినేషన్ కార్యక్రమం కొనసాగింది. పోలియో వ్యాక్సిన్లు వేయాల్సి వున్నందున మానవతా దృక్పథంతో కాల్పులకు విరామం ప్రకటించాలని కోరినా ఇజ్రాయిల్ అందుకు అంగీకరించకపోవడంతో ఈ రెండు శిబిరాల్లో దాడులు కొనసాగాయి. మరోపక్క వెస్ట్ బ్యాంక్‌పై మిలటరీ సాగిస్తున్న దాడులు 8వ రోజుకు చేరుకున్నాయి. ఇప్పటివరకు ఏడుగురు చిన్నారులతో సహా 33మంది పాలస్తీనియన్లు మరణించగా, 130మంది గాయపడ్డారు. ఎక్కువ మరణాలు జెనిన్ నగరంలో చోటు చేసుకున్నాయి. నామా కాలేజీలో తల దాచుకున్న శరణార్థులపై దాడులు జరగడంతో ఆరుగురు పాలస్తీనియన్లు మరణించారు. డజన్ల సంఖ్యలో బాధితులు శిధిలాల కింద కూరుకుపోయారు. దాదాపుగా గత 11మాసాలుగా కొనసాగుతున్న దాడుల్లో 40,861మంది మరణించగా, 94,398మంది గాయపడ్డారు.

వారం రోజుల పాటు సాగిన రఫా ఆపరేషన్‌లో 200మంది పాలస్తీనియన్లను హతమార్చినట్లు ఇజ్రాయిల్ మిలటరీ ప్రకటించింది. రఫాలో తాల్ అజ్ సుల్తాన్ ఏరియాలో డజన్ల సంఖ్యలో ఆయుధాలను కనుగొన్నారు. ఇళ్ళల్లో కూడా కొన్ని ఆయుధాలను కనుగొన్నామని మిలటరీ తెలిపింది. నుస్రత్ శరణార్ధ శిబిరంలో ఒక ఇంటిపై జరిగిన వైమానిక దాడిలో పలువురు మరణించారని మీడియా వార్తలు తెలిపాయి. ఈ శిబిరంపై బుధవారమే రెండు దాడులు జరిగాయి.

ఇదిలావుండగా, కాల్పుల విరమణ ఒప్పందానికి సంబంధించి కొత్త ప్రతిపాదనలపై ఎలాంటి సమాచారం లేదని హమాస్ తెలిపింది. అమెరికా నుండి తమకు కొత్త ప్రతిపాదనపై అధికారికంగా ఎలాంటి సమాచారం ఎవరూ ఇవ్వలేదని హమాస్ ప్రతినిధి ఒసామా హమ్‌దాన్ తెలిపారు. అసలు అమెరికా నిజాయితీగానే ఈ విషయంలో వ్యవహరిస్తోందా లేదా రాబోయే ఎన్నికలను దృష్టిలో వుంచుకుని పైపైకి మాట్లాడుతోందా అని ఆయన ప్రశ్నించారు. ఇక మరిన్ని చర్చలు జరపాలని అనుకోవడం లేదని హమ్‌దాన్ అన్నారు. ఇజ్రాయిల్ ప్రభుత్వం ప్రతీసారీ తమకు నమ్మక ద్రోహం చేస్తోందని అన్నారు. మేలో ప్రతిపాదించిన కాల్పుల విరమణ ప్రతిపాదననే ఆమోదించాల్సిందిగా అమెరికా నిజాయితీగా ఇజ్రాయిల్‌పై ఒత్తిడి తేవాలని కోరారు.

సెంట్రల్ గాజాలో మొదటి దశ పోలియో వ్యాక్సినేషన్ డ్రైవ్ పూర్తయిందని డబ్ల్యుహెచ్ఓ తెలిపింది. 1,87,000మంది చిన్నారులకు మొదటి డోసులు వేసినట్లు పేర్కొంది. ఏ ఒక్క చిన్నారిని మిస్ అవకుండా వుండేలా చర్యలు తీసుకున్నామన్నారు. ఇందుకోసం మరో మూడు రోజుల పాటు నాలుగు నిర్దిష్ట ప్రాంతాల్లో వ్యాక్సిన్లు వేయనున్నట్లు ఎక్స్ పోస్టులో పేర్కొంది. తర్వాత దక్షిణ గాజాలో ఈ డ్రైవ్ చేపట్టనున్నారు.

మెరుగైన వేతనాలు, పని పరిస్థితులు కల్పించాలి

- అమెరికావ్యాప్తంగా 10వేల మంది కార్మికుల సమ్మె



వాషింగ్టన్ : మెరుగైన వేతనాలు, పని పరిస్థితులు కావాలని, మరింతమంది సిబ్బంది నియామకం జరగాలని కోరుతూ అమెరికావ్యాప్తంగా ఆదివారం ఉదయం నుండి 10వేల మందికి పైగా హోటల్ కార్మికులు సమ్మెకు దిగారు. అమెరికావ్యాప్తంగా కార్మిక లోకం ఆర్థికంగా చాలా ఇబ్బందులు పడుతోంది. ఈ నేపథ్యంలో 'ఒక ఉద్యోగం సరిపోతుంది' అనే నినాదంతో హోటల్ కార్మికులు అందరూ కలిసి ఒక తాటిపైకి వచ్చి ఆందోళనలు చేపట్టారు. బోస్టన్, శాన్‌ఫ్రాన్సిస్కో, శాండియాగో, శాన్‌జోస్, సియాటిల్, గ్రీన్‌విచ్‌లతో సహా 9 నగరాల్లోని హోటళ్ళ కార్మికులందరూ సమ్మె చేస్తున్నారు. సోమవారం ఉదయం బాల్టిమోర్‌లో మరో 200మంది తమ విధులను బహిష్కరించారు. 'మా కుటుంబాలను పోషించలేని వేతనాలను మేం వ్యతిరేకిస్తున్నాం. ఇది అవమానకరం, ఇక్కడితో దీన్ని ఆపాలి' అంటూ వారు నినాదాలు చేశారు. హిల్టన్, హయత్, మారియట్‌లతో సహా ప్రముఖ హోటళ్ళ కార్మికులు కూడా సమ్మెకు దిగారు. ఇటీవలి సంవత్సరాల్లో హోటళ్ళ ఆదాయం బాగా పెరిగింది. రికార్డు స్థాయిల్లో లాభాలను ఆర్జిస్తున్నారు. కానీ కార్మికుల వెతలు మాత్రం తీరడం లేదు. పెరిగిన వ్యాపారం వల్ల కలిగే లాభాలేవీ తాము కనీసం చూడను కూడా చూడడం లేదని వారు వాపోతున్నారు. కోవిడ్ సమయంలో కోత విధించిన జీతాలే ఇప్పటికీ కొనసాగిస్తుండడం విచారకరమని కార్మిక సంఘాలు పేర్కొంటున్నాయి. 2019 నుండి 2022 నాటికి సిబ్బంది 13శాతం తగ్గిపోయారు. బతకాలంటే వారానికి 70 నుండి 80 గంటల పాటు పనిచేయాల్సి వస్తోందని, కనీసం పిల్లలను కూడా చూసుకోవడానికి వుండడం లేదని అల్‌ఫ్రెడో అనే కార్మికుడు ఆవేదన వ్యక్తం చేశారు. సమ్మె చేస్తున్న హోటళ్ళ సర్వీసులను ఉపయోగించుకోవద్దని వర్కర్లు అతిథులను కోరుతున్నారు.

సిల్వర్ సచిన్

- షాట్‌పుట్‌లో ఖిలారికి రజతం

పారిస్ 2024 పారాలింపిక్స్

నవతెలంగాణ-పారిస్

సచిన్ ఖిలారి.. 34 ఏండ్ల వయసులో పారాలింపిక్స్ అరంగేట్రంలోనే పతకం సాధించాడు. వరల్డ్ చాంపియన్‌గా పారిస్ పారాలింపిక్స్ బరిలో నిలిచిన సచిన్ మెన్స్ షాట్‌పుట్ ఎఫ్46 విభాగంలో రజత పతకం సొంతం చేసుకున్నాడు. షాట్‌పుట్ ఫైనల్లో ఇనుప గుండును 16.32 మీటర్ల దూరం విసిరిన సచిన్ ఖిలారి పారాలింపిక్స్ సిల్వర్ మెడల్‌ను ముద్దాడాడు. ఈ పతకంతో పారిస్ పారాలింపిక్స్‌లో భారత్ పతకాల సంఖ్య 21కు చేరింది. టోక్యో పారాలింపిక్స్‌లో అత్యధికంగా 19 పతకాలు సాధించిన భారత్.. పారిస్ 2024లో ఏడో రోజు పోటీల్లోనే ఆల్‌టైమ్ రికార్డును అధిగమించింది. గతంలో ఎన్నడూ చూడని విధంగా భారత్ వరుస రోజుల్లో వరుసగా 8, 5 పతకాలతో అద్భుత ప్రదర్శన కనబరిచిన సంగతి తెలిసిందే.

పురుషుల షాట్‌పుట్ ఎఫ్46 విభాగం పసిడి వేటలో డిఫెండింగ్ చాంపియన్, కెనడా పారా అథ్లెట్ గ్రెగ్ స్టెవార్ట్, భారత పారా అథ్లెట్ సచిన్ ఖిలారి మధ్య ప్రధానంగా పోటీ కనిపించింది. ఈ ఇద్దరు సీజన్‌లో నిలకడగా 16 మీటర్ల సవాల్‌ను అధిగమించారు. ఫైనల్లోనూ ఆరు ప్రయత్నాల్లోనూ పలుమార్లు 16 మీటర్ల లైన్‌ను దాటారు. గ్రెగ్ స్టెవార్ట్ 16.38 మీటర్ల దూరంతో సచిన్‌ను వెనక్కి నెట్టాడు. 16.32 మీటర్ల దూరంతో సచిన్ ఖిలారి రెండో స్థానంలో నిలిచి రజత పతకం సాధించాడు.



క్రోయేషియా పారా అథ్లెట్ లూకా బాకోవిచ్ 16.27 మీటర్లతో కాంస్య పతకం దక్కించుకున్నాడు. ఇదే విభాగంలో పోటీపడిన మరో ఇద్దరు భారత పారా అథ్లెట్లు రోహిత్ కుమార్, మహ్మద్ యాసిర్‌లు మెడల్ పోడియంకు చేరువ కాలేకపోయారు. రోహిత్ కుమార్ 14.10 మీటర్ల త్రోతో తొమ్మిదో స్థానంలో నిలువగా.. మహ్మద్ యాసిర్ 14.21 మీటర్ల త్రోతో ఎనిమిదో స్థానంలో నిలిచాడు.

ఫైనల్లో పోటీ తీవ్రంగా కనిపించింది. ప్రపంచ రికార్డు సాధించిన జోషువ (అమెరికా), ప్రపంచ చాంపియన్‌షిప్స్ కాంస్య పతక విజేత కెర్విన్ (దక్షిణాఫ్రికా) సైతం బరిలో నిలిచారు. సచిన్, స్టెవార్ట్‌లకు నిలకడగా పోటీ ఇచ్చారు. రెండో ప్రయత్నంలోనే ఇనుప గుండును 16.32 మీటర్ల దూరం విసిరిన సచిన్.. పసిడి ఫేవరేట్‌గా నిలిచాడు. 2023, 2024 ప్రపంచ చాంపియన్‌షిప్స్‌లో పసిడి సాధించినన సచిన్ అదే ఉత్సాహంలో పారిస్‌లోనూ స్వర్ణంపై కన్నేశాడు. హాంగ్జౌ ఆసియా పారా గేమ్స్‌లోనూ సచిన్ గోల్డ్ మెడల్ సాధించాడు. కానీ పారిస్‌లో సచిన్ స్వర్ణానికి స్టెవార్ట్ అడ్డుగా నిలిచాడు. మూడో ప్రయత్నంలోనే సచిన్‌ను దాటేసిన గ్రెగ్.. నాల్గో ప్రయత్నంలో మరింత మెరుగయ్యాడు. మహారాష్ట్రకు చెందిన సచిన్ 9 ఏండ్ల వయసులోనే సైకిల్ ప్రమాదంతో వైకల్యం బారిన పడ్డాడు. కాలేజ్ రోజుల్లో జావెలిన్ త్రోలో పోటీపడిన సచిన్ జాతీయ స్థాయిలో పతకాలు సైతం సాధించాడు. 2019లో భుజం గాయంతో జావెలియన్‌ను వదిలేశాడు. కోచ్ సత్య నారాయణ సూచనతో షాట్‌పుట్‌లో సాధన చేసిన సచిన్ తొలి ప్రయత్నంలోనే పారాలింపిక్స్ పతక విజేతగా నిలిచాడు.

జ్వెరెవ్ ఔట్

టేలర్ ఫ్రిట్జ్ చేతిలో ఓటమి

యు.ఎస్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్

న్యూయార్క్(అమెరికా) : యు.ఎస్ ఓపెన్‌లో మరో స్టార్ ఆటగాడికి షాక్ తగిలింది. మెన్స్ సింగిల్స్‌లో నాల్గో సీడ్ అలెగ్జాండర్ జ్వెరెవ్ (జర్మనీ) క్వార్టర్‌ఫైనల్లో ఓటమి పాలయ్యాడు. వరల్డ్ నం.12 టేలర్ ఫ్రిట్జ్ 7-6(7-2), 6-4, 7-6(7-3)తో వరల్డ్ నం.4 జర్మనీ స్టార్‌ను చిత్తు చేశాడు. మూడున్నర గంటల పాటు సాగిన క్వార్టర్స్ పోరులో టేలర్ 12 ఏస్‌లు కొట్టగా.. జ్వెరెవ్ 14 ఏస్‌లు సంధించాడు. టేలర్, జ్వెరెవ్ చెరో రెండు బ్రేక్ పాయింట్లు సాధించారు. కానీ కీలక రెండు టైబ్రేకర్‌లను నెగ్గిన టేలర్ సెమీఫైనల్ బెర్త్‌ను సొంతం చేసుకున్నాడు. జ్వెరెవ్ 52 విన్నర్లతో మెరిసినా.. పాయింట్ల పరంగా 139-134తో టేలర్ పైచేయి సాధించాడు. మరో క్వార్టర్‌ఫైనల్లో గ్రిగర్ దిమిత్రోవ్ గాయంతో పోటీ నుంచి తప్పుకున్నాడు. 3-6, 7-6(7-5), 3-6, 1-4తో వెనుకంజలో నిలిచిన సమయంలో దిమిత్రోవ్ ఫిట్‌నెస్ సమస్యతో వాకోవర్ ఇచ్చాడు. దీంతో ఫ్రాన్సెస్ (అమెరికా) సెమీఫైనల్‌కు చేరుకున్నాడు. శనివారం జరిగే తొలి సెమీస్‌లో అమెరికా ఆటగాళ్లు టేలర్, ఫ్రాన్సెస్ ఢీకొట్టనున్నారు.

మహిళల సింగిల్స్‌లో అమెరికా స్టార్ ఎమ్మా నవారో సెమీస్‌కు చేరుకుంది. 6-2, 7-5తో వరుస సెట్లలో పౌలా బడోసా (స్పెయిన్)పై ఎమ్మా విజయం సాధించింది. చైనా అమ్మాయి జెంగ్‌పై 6-1, 6-2తో గెలుపొంది సబలెంక సైతం సెమీఫైనల్లో కాలుమోపింది.

నవచిత్రం

దావూదీ.. సందడి మొదలైంది

ఎన్టీఆర్ టైటిల్ పాత్రలో నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'దేవర'. బాలీవుడ్ నాయిక జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోన్న ఈ చిత్రం నుంచి 'దావూదీ..' అనే వీడియో సాంగ్‌ను విడుదల చేశారు. మ్యూజిక్ ట్రాక్, పాటను తెరకెక్కించిన తీరు చూస్తుంటే పాన్ ఇండియా ఎక్స్‌పీరియన్స్ కలుగుతోంది. శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీ చేశారు. ఇప్పటికే విడుదలైన ఫియర్ సాంగ్, చుట్టమల్లె.. పాటల మాదిరిగానే ఈ పాట కూడా ఇన్‌స్టంట్ హిట్ అవ్వడం విశేషం. ఈ అమేజింగ్ సినిమాటిక్ ఎక్స్ హై యాక్షన్ థ్రిల్లర్‌ను రెండు భాగాలుగా తెరకెక్కిస్తున్నారు. మొదటి భాగం 'దేవర: పార్ట్ 1'ను తెలుగు, తమిళ, హిందీ, మలయాళ, కన్నడ భాషల్లో ఈనెల 27న విడుదల చేస్తున్నారు.

Printed And Published By Nandayala Narsimha Reddy On Behalf Of Navatelangana Printers Private Limited, Printed At Nava Telangana Printers Private Limited Near Manair Hanuman Temple, Godavarikhani Bypass Road, Housing Board Colony, Karimnagar-505001, Telangana State, Published At Navatelangana Printers Private Limited, Near Manair Hanuman Temple, Godavarikhani Bypass Road, Housing Board Colony, Karimnagar-505001, Telangana State. Editor : R.Sudha Bhaskar. TEL TEL/2015/60887.